## సేవాలాల్ తరహా గిరిజనులకోసం పనిచేస్తున్న కేసీఆర్



16లో..


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 27, ఫిబ్రవరి, 2023 16 పేజీలు


# ఇక సెలవు

ప్రభాతవార్త ,వరంగల్ క్రైం :
ప్రీతి మోసపోయింది. తెల్లకోటు వేసుకున్న వారంతా నారాయణులేనని నమ్మింది. పవిత్ర వృత్తిలో పాపాత్ములు కూడా ఉంటారని తెలియక సైఫ్ లాంటి సైఫ్ లాంటి సైకోల నడుమ అడుగు పెట్టింది. ప్రాణాలు పోయాల్సిన వారే ప్రాణాలు ఎలా తోడేస్తారో తెలిసి నిర్ఘాంతపోయింది. మానవ మృగాల నడుమ ఇక నేనుండ లేనంటూ తిరిగిరాని లోకాలకు తరలి వెళ్లిపోయింది

- పీజీ విద్యార్థిని ప్రీతి మృతి
- రాత్రి 9.10 గం॥లకు మృతి చెందినట్లు వైద్యుల ప్రకటన
- సైకో సైఫ్ వేధింపులతో ప్రీతి ఆత్మహత్యాయత్నం
- అధికారుల నిర్లక్ష్యాన్ని నిరశిస్తూ అనంతలోకాలకు
- నేడు స్వగ్రామంలో అంత్యక్రియలు



2లో..

## ఎంపిపిపై కేసు నమోదు?



2లో..

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్: చెన్నారావుపేట ఎంపిపి బాదావత్ విజేందర్‌పై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఎంపిపి వ్యవహారం, అవినీతి ఆరోపణలపై ఇటీవలే కొద్ది రోజులుగా వార్త దినపత్రికలో ప్రత్యేక కథనాలు వెలువడ్డాయి. అంతేగాక గ్రామ స్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయి కలెక్టర్‌ను సైతం దూషించిన వాఖ్యలు ఆడియో రికార్డులు సోషల్ మీడియాలో పెను దుమారాన్ని లేపాయి. దీనిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పలు పోలీస్టేషన్‌లలో ఎంపిపి బాధితులు గత రెండురోజులుగా లిఖిత పూర్వక ఫిర్యాదులు చేసినట్లు సమాచారం.

## రూ.40కోట్లు కట్టండి

### కేయూకు ఐటీశాఖ నోటీసులు




2లో..

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి26 ప్రభాతవార్త : కాకతీయ యూనివర్శిటీకి మరోసారి ఐటీశాఖ డిమాండ్ నోటీసులు ఇచ్చింది. గతంలో కాకతీయ యూనివర్శిటీకి పలుమార్లు డిమాండ్ నోటీసులు ఇచ్చినా కేయూ అధికారులు ఆదాయ వ్యయాలకు రిటర్న్స్ దాఖాలు చేయలేదు కాబట్టి ఐటీశాఖ రూ.200కోట్లకు డిమాండ్ నోటీసులు ఇచ్చి అందులో 20శాతం రూ.40కోట్లు ట్యాక్స్ కట్టాలని నోటీసులు జారీచేసింది

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి




16లో..




# ఇక సెలవు

(మొదటి పేజీ తరువాయి..)

సీనియర్ వేదింపులు తట్టుకోలేక వరంగల్ ఎంజీఎంలో ఆత్మహత్యకు యత్నించిన పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి మృతి చెందింది. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆమె తుది శ్వాస విడిచిందని వైద్యులు ప్రకటించారు. కాకతీయ వైద్య కళాశాలలో పీజీ మత్తు వైద్యం (అనస్థీషియా) ఫస్టియర్ చదువుతున్న విద్యార్థిని ప్రీతిని సీనియర్ విద్యార్థి సైఫ్ కొన్నాళ్లుగా వేదిస్తున్నాడని, ఆమె హానికరమైన ఇంజెక్షన్ చేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. దీంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన ప్రీతికి తొలుత వరంగల్ ఎంజీఎంలో చికిత్స అందించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. ఆమె ప్రాణాలు కాపాడేందుకు నిమ్స్ వైద్యుల బృందం తీవ్రంగా ప్రయత్నించినప్పటికి ప్రయోజనం లేకపోయింది. విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు హుటాహుటిన వరంగల్‌లోని ఓ ప్రముఖ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం ఎంజీఎంకు తరలించగా అంతకంతకూ ప్రీతి ఆరోగ్యం విషమించింది. దీంతో వరంగల్ నుంచి హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. వరంగల్ నుంచి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించే సమయంలో దాదాపు మూడు సార్లు ప్రీతి గుండె ఆగిపోయిది. వెంటనే సీపీఆర్ చేసి మళ్లీ గుండె కొట్టుకునేలా వైద్యులు చేశారు. నిమ్స్‌కు చేరుకున్న అనంతరం ప్రీతికి పూర్తిగా వెంటిలేటర్, ఎక్మోపైనే చికిత్స అందించారు. అయితే హానిక ఇంజక్షన్ తీసుకోవడం వల్ల మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ అయినట్లు వైద్యులు తెలిపారు. ముఖ్యంగా ఈ ఇంజెక్షన్ తీసుకోవడం వల్ల బ్రెయిన్‌పై ప్రభావం ఎక్కువగా పడుతుందని డాక్టర్లు చెప్పారు. శ్వాస తీసుకోవడంలోని ప్రీతి భాగ ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో న్యూరాలజీ, జనరల్ ఫిజీషియన్, కార్డియాలజిస్టుతో కూడిన ఐదుగురు వైద్యుల బృందం నిరంతరం పర్యవేక్షించింది. ప్రీతిని రక్షించేందుకు నిమ్స్ వైద్యులు అన్ని ప్రయత్నాలు చేశారు. అయితే ఐదు రోజులుగా ప్రీతిని కాపాడాలని ప్రత్యేక బృందం శత విధాల ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో ఆదివారం రాత్రి 9 గంటల 10 నిమిషాలకు ప్రీతి మృతి చెందినట్లు నిమ్స్ వైద్యులు అధికారికంగా ప్రకటించారు. ప్రీతి మృతి వార్తతో తల్లిదండ్రులు, బంధువుల రోధనకు అంతులేకుండా పోయింది. ప్రీతి మృతదేహాన్ని తన స్వగ్రామమైన జనగామ జిల్లా గిర్నితండాకు తీసుకువచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.


NIZAM'S INSTITUTE OF MEDICAL SCIENCES

In continuation of health update of Dr.Preethi, despite continuous efforts by Multidisciplinary team of Specialist Doctors she could not be saved and declared Dead on 26/02/2023 at 09:10 pm

Medical Superintendent
Nizam's Institute of Medical Sciences

# రూ.40కోట్లు కట్టండి

(మొదటి పేజీ తరువాయి..)

చెల్లించాలన్నారు. లేకుంటే యూనివర్శిటీ అకౌంట్స్ సీజ్‌చేస్తామని ఇటీవల హెచ్చరిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. దీంతో కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాసరావులు హైదరాబాద్‌కు వెళ్లి ఐటీశాఖ అధికారులను కలిసి యూనివర్శిటీకి మరొక అవకాశం ఇవ్వాలని కోరారు. దీంతో మార్చి 7లోపు 25కోట్ల రూపాయలు ఇన్‌కం టాక్స్ చెల్లిస్తేనే ఆ స్టే నోటీసులు సెప్టెంబరు 30వరకు ఉంటుందని ఐటీ అధికారులు తెలిపారు. కేయూ అధికారుల అలసత్వం వల్లనే ఇంతవరకు వచ్చిందనే ఆరోపణలు యూనివర్సిటీలో చర్చించుకుంటున్నారు.

# ఎంపిపిపై కేసు నమోదు?

(మొదటి పేజీ తరువాయి..)

ఫిర్యాదులను ఆధారం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

### చర్యలకు రంగం సిద్దం....

కాగా ఉన్నత పదవిలో ఉన్న ఎంపిపి వ్యవహరిస్తున్న తీరుపై జిల్లా ప్రభుత్వం యంత్రాంగం సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. జిల్లా స్థాయి ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ అయిన కలెక్టర్‌ను దూషించడాన్ని పలువురు తీవ్రంగా తప్పు పడుతున్నారు. ఇప్పటికే ఎంపిపి దురుసుతనంపై గుట్టుచప్పుడుగా విచారణ సాగుతున్నట్లు తెలుస్తోంది. ఫిర్యాదులతో జిల్లా స్థాయి యంత్రాంగం అదే పనిలో ఉన్నట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఎంపిపిపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్దం అయినట్లు విశ్వసనీయ సమాచారం తెలుస్తోంది. తాజాగా ఈ వ్యవహారం ఆదివారం ఆ పార్టీ నేతలు ప్రజాప్రతినిధులు విస్తృతంగా చర్చిస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఏదేమైనా త్వరలోనే ఎంపిపి తన నోటి దురుసు వాఖ్యలకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన సమయం ఆసన్నమవుతుందని చర్చించుకుంటున్నారు.

# సేవాలాల్ తరహా గిరిజనులకోసం పనిచేస్తున్న కేసీఆర్

## సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి.. మంత్రులు దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్

**పాలకుర్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సేవాలాల్ తరహాలోనే గిరిజనుల జాతి కోసం సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖమంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని సబ్‌స్టేషన్ సమీపంలో ఒక ఎకరం స్థలంలో రెండుకోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ గుడికి, మేర మా యాడి గుడి భూమిపూజను మంత్రులు సత్యవతిరాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యేలు శంకర్‌నాయక్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ అంగోతు బిందు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ బాపూజీ మహారాజ్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. అంతుకుముందు చౌరస్తానుంచి గుడి నిర్మించే స్థలం వరకు లంబాడాల సాంప్రదాయ పాటలు, నృత్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి, గిరిజన లంబాడీలకు సుదినం 284ఏండ్ల కింద పుట్టిన సేవాలాల్, మేర మా గుడి నిర్మాణానికి 2కోట్లతో పూనుకోవడం అదృష్టమని అన్నారు. మంత్రి దయాకర్‌రావు వేలకోట్ల రూపాయలతో పాలకుర్తిని అభివృద్ధిపథంలో ఉంచారన్నారు. 600కోట్లతో 3,146గ్రామపంచాయతీలకు నూతన భవనాలను నిర్మిస్తున్నామని, ఇందులో గ్రామపంచాయతీ నిధులు, గిరిజన సంక్షేమ నిధులు సగం సగం ఉన్నాయన్నారు. మంత్రి దయాకర్‌రావు కోరిక మేరకు రూ. 20కోట్లను రోడ్లకోసం, కోటి 50లక్షలు బంజార భవన్‌కు మంజూరు చేయనున్నట్లు ఆమె చెప్పారు. దేశంలో ఎక్కువమంది మాట్లాడే మా లంబాడ బాషకు లిపిలేదని 8వ షెడ్యూల్‌లో చేర్చి లంబాడా బాషను జాతీయభాషగా గుర్తించాలని కేంద్రాన్ని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్లు పెంచారని, బీజేపీ ఎంపీ ఒకరు గిరిజనులను తీసివేయండి.. వారికి రిజర్వేషన్లు అవసరం లేదని అన్నారని, అది బీజేపీ అభిప్రాయమా? ఎంపీ అభిప్రాయమా కేంద్రం, బీజేపీ స్పష్టం చేయాలని డిమాండ్‌చేశారు. గిరిజనులంతా దయాకర్‌రావుకు అండగా ఉండాలని చెప్పారు. పాలకుర్తిలో నిర్మిస్తున్న సేవాలాల్ గుడికి రూ. 1,00,116విరాళం ప్రకటించారు. ఈసందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ సేవాలాల్, మేర మా యాడి గుడి కట్టాలని నాకు చాలా కాలంగా ఉందని, పదిగుంటల భూమి, పదిలక్షలు కావాలని గిరిజన ప్రతినిధులు అడిగారని కానీ నేను ఎకరం స్థలం పదికోట్లు ఇవ్వడానికి సిద్దపడ్డాను అందులో రెండుకోట్లు ఇచ్చానని ఆయన తెలిపారు. పాలకుర్తి ప్రాంతానికి గిరిజనులకు ఎంతో చరిత్ర ఉందని ఈ ప్రాంతాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా సీఎం కేసీఆర్ తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. సేవాలాల్ గుడికూడా ప్రముఖ పర్యాటక క్షేత్రంగా మారుతుందన్నారు. గిరిజనులు చాలా గొప్పవాళ్లు, వారిసాంప్రదాయం కూడా ప్రత్యేకమైనదని, వారి చరిత్రకూడా ఎంతో గొప్పదని మీ చరిత్రను, మీరు మీ సాంప్రదాయాన్ని మీరు విడనాడవద్దన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ పరంగా సేవాలాల్ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని, ప్రభుత్వమే పండగలు చేసే సాంప్రదాయం దేశంలోఎక్కడా లేదని ఒక్కతెలంగాణలో తప్ప అన్నారు. ప్రతీ కోలుకోవాలని ఆ కుటుంబాన్ని నా కుటుంబంగా ఆదుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు, సంత్‌సేవాలాల్ గుడి నిర్మాణ కమిటీ బాధ్యులు, అధికారులు పాల్గొన్నారు.






# జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చి తీరుతాం

## బూర్గంపహాడ్ జర్నలిస్టులకు ప్రభుత్వ విఫ్ రేగా హామీ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని ప్రభుత్వ విఫ్, భారాస పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మరియు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు హామీ ఇచ్చారు. ఆదివారం కరకగూడెం మండలంలో మర్ధారంలోని శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో మొక్కులు చెల్లించేందుకు వెళ్ళిన రేగాను బూర్గంపహాడ్ జర్నలిస్టులు కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ .. 2022న సీఎంవో నుండి కొత్తగూడెంలో 143 సర్వేలో జిల్లాలోని జర్నలిస్టులకు కేటాయించిన స్థలాల ప్రక్రియలో భాగంగా ఇంటి స్థలాలను ఇవ్వాలని కోరగా దీనికి స్పందించిన ఆయన తప్పకుండా జర్నలిస్టుందరికి ఇంటి స్థలం ఇచ్చి తీరుతామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి కల నెరవేరుతుందని హామీ ఇచ్చారు. అనంతరం రేగా కాంతారావును జర్నలిస్టుందరూ ఘనంగా సన్మానించారు. రేగాను కలిసిన వినతిపత్రం సమర్పించిన వారిలో తాళ్ళూరి శ్రీహరి, కందూరు శ్రీనివాసరెడ్డి, తోకల మోహన్‌రావు, జక్కిరెడ్డి మల్లారెడ్డి, బర్ల జోష్, మందపాటి వెంకటరెడ్డి, బండారు మహేంద్ర, బండారి మహేష్, రామకృష్ణ, తేజావత్ వినోద్, ఆవుల మహేందర్‌రెడ్డి, పోతిరెడ్డి వెంకటరామిరెడ్డి, గుర్రం రవి పాల్గొన్నారు.



# తిరుపతి సాహితీ బ్రహోత్సవాల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చిట్టె లలిత

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీశ్రీ కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టె సిద్ధలలిత నియమితులయ్యారు. ఐఎస్‌వో గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్ ఈ నియామక పత్రాన్ని ఆదివారం జారీ చేశారు. ఏప్రిల్ 9,10వ తేదీలలో పుణ్యక్షేత్రమైన తిరుపతి మహతి ఆడిటోరియంలో శ్రీశ్రీ కళావేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో48 గంటల పాటూ సాహితీ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక కవులు, కళాకారులు సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలతో, పుస్తకావిష్కరణలతో, నృత్యప్రదర్శనలతో ప్రపంచ సాహితీ చరిత్రలో పలు రికార్డులను కైవసం చేసుకోబోతుందని చిట్టె సిద్ధలలిత తెలియజేశారు. ఈ బృహత్తర కార్యక్రమానికి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించిన సంస్థ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమ విజయవంతానికి తన వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనే కవులు, కళాకారులు తమ పేరును నమోదు చేసుకోవాలని వివరాలను 7981673553 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

# గ్రామీణ యువత క్రీడలు, విద్యలో రాణించాలి

## -దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్

## -చిన్ననల్లబెల్లిలో క్రికెట్ పోటీలు ప్రారంభం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** ఏజెన్సీలోని యువత విద్య, క్రీడ రంగాలలో రాణించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ అన్నారు. మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామంలో యూత్ అసోసియేషన్ (సీసీఏ) నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి ఏటా యూత్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్‌లను నిర్వహించడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంతాలలోని యువత ఉద్యోగ, ఉపాధి రంగాలలో ముందుండాలని, ప్రభుత్వం విడుదల చేసే ఉద్యోగ నోటిఫికేషన్‌లను సద్వినియోగం చేసుకుని, కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదించాలని ఆయన యువతకు విజ్ఞప్తి చేశారు. క్రీడాకారులు స్నేహభావంతో టోర్నమెంట్ పోటీల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటిచెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, తునికా కామేష్, ఎంపీటీసీ తునికి సీత, తెల్లం భీమరాజు, దామెర్ల శ్రీనివాస్, కొమ్ము రంజిత్‌కుమార్, పొడియం సుబ్బారావు, శ్యామల చంటి, తునికి జయరావు, రమేష్, సాయిబాబు, నాగార్జున, స్థానిక గ్రామయువత, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.

# నేషనల్ కరాటే చాంపియన్ షిఫ్‌గా సమన్



హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 26: మండల కేంద్రంలో నిర్వహించిన అండర్ 12 సంవత్సరాలలోపు విద్యార్థులు కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినీ హీరో సమన్ తల్వార్, ఏసిపి శ్రీనివాస్, వరంగల్ ఏసిపి బోనాల కిషన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్వహించిన టోర్నమెంట్‌కు ప్రతిభ కనబరిచిన ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఎనిమిది సంవత్సరాల విభాగంలో ఆర్ రన్వి సిల్వర్ మెడల్, 11సంవత్సరాల విభాగంలో ఎన్ ప్రజ్ఞశ్రీ గోల్డ్‌మెడల్, 12 సంవత్సరాల విభాగంలో డి.హరిష్ సిల్వర్ మెడల్ ఫర్వేజ్ మయూఫర్ బ్రౌన్ మెడల్ ఫటాస్ విభాగంలో గెలుపొందిన విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ నాయుడు సదానందం, మాస్టర్ దర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# 10 రోజుల్లో గ్రామంలోని అందరికి మిషన్ భగీరథ నీరందాలి

### -పంచాయతీ కార్యదర్శికి ఎమ్మెల్యే సూచన



నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలోని ప్రతి ఇంటికి 10 రోజుల్లో నీరందాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలో శాసన మండలి ఉప సభాపతి బండా ప్రకాశ్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన మరియు మత్స్యసహకార భవనం ప్రారంభం చేయడం జరిగింది. తరువాత గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతీ ఇంటికీ స్వచ్ఛమైన నీరందుతుందని తెలుపుతుండగా సమావేశానికి హాజరయిన మహిళలు నల్లా కనెక్షన్ లేక నీరు రావడం లేదని తెలియజేశారు. వెంటనే గ్రామ పంచాయతీ కార్యదర్శిని స్టేజిపైకి పిలిచి కారణాలు అడిగి మళ్ళీ 10 రోజుల తర్వాత మళ్ళీ వస్తానని అప్పటి వరకు ప్రతీ ఇంటికి 10 రోజుల్లో నల్లా కనెక్షన్ ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.

# ప్రధానోపాధ్యాయుడు మృతి

### నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



మంగపేట ఫిబ్రవరి26, ప్రభాతవార్త మంగపేట మండల కేంద్రంలోని జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న హెచ్‌వీఎస్ ప్రసాద్(52), ఆదివారం అనారోగ్యంతో మృతి చెందడంతో మృత దేహానికి బీఆర్ఎస్ నాయకులు పూల మాల వేసి నివాళులర్పించారు మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ. మంగపేట మండలంలోని రాజుపేటలో ప్రధానోపాధ్యాయునిగా ప్రసాద్ వారం రోజుల క్రితం మంగపేట మండల కేంద్రానికి ప్రభుత్వ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా హెచ్‌వీఎస్ ప్రసాద్ వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవలె అనారోగ్యానికి గురై ఆయన ఆదివారం మృతి చెందారు ఈవిషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మినారాయణ ఆయన ఇంటికి వెళ్ళి ప్రసాద్ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారి పవిత్రమైన ఆత్మకు చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజూయాదవ్, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, మండల యూత్ నాయకులు జానపట్ల విష్ణు, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యతను నిర్మూలించాలి



నర్సంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు అక్షరాస్యులుగా నిలువాలని నర్సంపేట మున్సిపల్ కోర్టు న్యాయమూర్తి శిరీష అన్నారు. మండలంలోని రాజుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన తాలుకా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామంలో ఉండేటువంటి ప్రతి ఒక్కరు నిరక్షరాస్యతను నిర్మూలించి అక్షరాస్యతను సాధించాలని ప్రతి ఒక్కరు కూడా చదువుకొని ఉండాలని కార్మికులు వృద్ధులు, వ్యవసాయం చేసేవారు ఎవరైనా చదువు రాకుండా ఉండకుండా ప్రతి ఒక్కరు చదువుకొని ఉంటే తమ తమ హక్కులు కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవీందర్, లాయర్లు తండా సారంగపాణి, షేక్ రహీమోద్దీన్, సర్పంచ్ దస్రు నాయక్, ఉపసర్పంచ్ రవిరాజు, వార్డు మెంబర్లు, పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# యువతి వివాహానికి ఎమ్మెల్యే దంపతుల చేయూత



చెన్నారావుపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త నిరుపేద యువతి వివాహానికి ఎమ్మెల్యే దంపతులు చేయూతనందించారు. మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన తేజస్విని వివాహ వేడుకలు మార్చి 1న జరుగనున్నాయి. యువతి తల్లిదండ్రులు చనిపోవడంతో పెద్ద దిక్కు ఎవరు లేక వారి కుటుంబం ఇబ్బందిలో ఉండిపోయింది. ఇదే క్రమంలో యువతి వివాహానికి సిద్ధం కాగా ఆర్థిక ఇబ్బందులు తోడయ్యాయి. ఈ క్రమంలో స్థానిక బీఆర్ఎస్ మండల నాయకులు లింగాపురం గ్రామ క్లస్టర్ ఇంచార్జి కృష్ణ చైతన్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే దంపతులు అండగా నిలిచారు. తమవంతు సహాయంగా రూపాయలు 20వేల ఆర్థిక సహాయం అందివ్వగా వాటిని స్థానిక బీఆర్ఎస్ నాయకులు కుటుంబానికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పసునూటి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి నమిండ్ల సురేష్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు రాజులపాటి ఉమాదేవి, కంది రవి చైతన్య, గ్రామ పార్టీ అధ్యక్షులు తప్పెట రాజేందర్, వార్డు సభ్యులు అజ్మీర శ్రీను, వేల్పుల బిక్షపతి, రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త మండల కేంద్రం చెన్నారావుపేటలో చేపడుతున్న మండల స్థాయి మహిళా క్రీడా పోటీలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు రాజులపాటి ఉమ అన్నారు. ఈ మేరకు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో క్రీడా పోటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చెన్నారావుపేటలోని స్థానిక సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో చేపడుతున్న ఈ పోటీలకు ఆసక్తి గల మహిళలు యువతులు తరలివచ్చి పోటీలను విజయవంతం చేయాలన్నారు.

# మనస్థాపం చెంది గొంతు కోసుకున్న వ్యక్తి

### ఎంజిఎంకు తరలించిన కుటుంబ సభ్యులు



నల్లబెల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త కొంత కాలంగా అనారోగ్యంతో పాటు కడుపు నొప్పి బరించలేక ఓ వ్యక్తి బ్లేడుతో గొంతు కోసుకున్న సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చేటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన వేముల రాజయ్య అనే వ్యక్తి గత కొంత కాలంగా అనారోగ్యం పాలు కావడంతో పాటు గత రెండు రోజులుగా కడుపు నొప్పి భరించలేక పోవడంతో మనస్థాపం చెందిన తన ఇంట్లోనే బ్లేడుతో గొంతు కోసుకున్నాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు 108 ద్వారా వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ నేపథ్యంలో అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు అక్కడి వైద్యులు పేర్కొన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పరకాల వార్త

# నేడు పరకాలలో రేవంత్‌రెడ్డి యాత్ర

## భారీగా ఏర్పాట్లు చేసిన కాంగ్రెస్ శ్రేణులు

పరకాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్కాజిగిరి ఎంపి రేవంత్‌రెడ్డి సోమవారం పరకాల నియోజకవర్గానికి చేరుకుంటారు. ఆయన చేపట్టిన హాత్‌సే హాత్ జూడో అభియాన్ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6న ములుగు జిల్లాలో ఏర్పాటు చేసిన పాదయాత్ర ఆయా జిల్లాల్లో సాగి నేడు పరకాలలో ప్రారంభం కానుంది.

**అడుగడుగున భారీ ఏర్పాట్లు :** పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పరకాలలో పర్యటించనున్న నేపథ్యంలో నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రచారం చేసే కార్యక్రమాలను ఇప్పటికే చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జనంను భారీగా తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇక రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేసే ప్రాంతాల్లో,



గ్రామాల్లో భారీగా స్వాగత ఏర్పాట్లు చేశారు. అడుగడుగున ఫ్లెక్సీలు, ఏర్పాటు చేస్తున్నారు. తోరణాలు, కటౌట్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేసి గ్రామాల్లో ప్రజలను పెద్ద సంఖ్యలో వచ్చే విధంగా నియోజకవర్గ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాదయాత్రకు భారీగా జన సమీకరణ చేసేందుకు ఎవరికి వారు ప్రయత్నాల్లో నిమగ్నమైయ్యారు.

# ప్రధానిమోదీ మన్‌కి బాత్ కార్యక్రమం వీక్షించిన బాజాపా నేతలు

పరకాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



పరకాల పట్టణ బిజెపి నాయకులు ఆదివారం టీవీల్లో ప్రసారం అయిన ప్రధాని నరేంద్రమోడీ 'మన్‌కిబాత్' కార్యక్రమాన్ని వీక్షించారు. పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాయారి ఆధ్వర్యంలో నేతలు వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో జరిగే పలు అభిశృద్ధి కార్యక్రమాలు, సాంకేతిక పరిజ్ఞానంతో సాధించిన విజయాలు, దేశ రక్షణలో సైనికులు వసతుల గురించి జాతీయ ప్రయోజనాలు కలిగిన ప్రజాసంక్షేమ పథకాలు, వాటి అమలు మన దేశానికి ప్రపంచంలో వస్తున్న గుర్తింపు గురించి మోడీ వివరించారన్నారు. మన దేశాన్ని ప్రపంచంలో విశ్వగురువుగా తీర్చిదిపద్ద కార్యక్రమంలో అందరు భాగస్వామ్యం కావాలని చెప్పడం జరిగిందని తెలిపారు. పార్టీని బలంగా తయారు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జి సంఘ పురుషోత్తం, నాయకులు, దొనికిన శ్రీనివాస్, సామంతుల బిక్షపతి, సంఘ నరేష్, సంఘ ప్రభాకర్, అడిగిచర్ల పరమేశ్వర్, గోరంట్ల వెంకటరాజ్యం, దాసరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'బండా'కు బ్రహ్మరథం పట్టిన ముదిరాజ్‌లు!

## 100 వాహనాలతో స్వాగతం!

పరకాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

డిప్యూటీ చైర్మన్‌గా పదవి చేపట్టిన బండా ప్రకాష్ పరకాల నియోజకవర్గానికి తొలిసారిగా చేస్తున్న సందర్భంగా పరకాలకు చెందిన టిఆర్ఎస్ యువజన నాయకుని ఆధ్వర్యంలో ముదిరాజులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. బండా ప్రకాష్ చేపట్టిన అనంతరం తొలిసారిగా పరకాల ప్రాంతంలోని కంఠాత్మకూర్ గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు తరలివచ్చారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న పరకాలకు చెందిన టిఆర్ఎస్ యువజన నాయకుడుల కుంకుమేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త బండి శ్రీధర్ నాయకత్వంలో పరకాల నుంచి కంఠాత్మకూర్ గ్రామానికి వంద ద్విచక్ర వాహనాలలో బాన సంచ కాలుస్తూ తరలివెళ్లారు. పరకాల నుంచి తరళిన నాయకులు బండా ప్రకాష్ ముదిరాజ్‌లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి శ్రీధర్ మాట్లాడుతూ వరంగల్ ముద్దుబిడ్డ బండ ప్రకాష్‌కు డిప్యూటి చైర్మన్‌కు ఎంపిక చేయడం పట్ల సీఎం కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటి చైర్మన్‌గా బండా ప్రకాష్ ఆ పదవికి మరింత వన్నె తేవాలని అన్నారు. మేధావి బడుగు బలహీణ వర్గాల నాయకుడు బండ ప్రకాష్ తనకున్న రాజకీయ అనుభవం పరిజ్ఞానంతో డిప్యూటి చైర్మన్ పదవికి మరింత వన్నె తేవాలజీ శ్రీధర్ ఆకాంక్షించారు. డిప్యూటి చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాష్‌కి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ ఎంపీగా, ఎమ్మెల్సీగా విశేషమైన సేవలు అందించి, ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో డిప్యూటి చైర్మన్‌గా ఎన్నిక కావడం గొప్ప అవకాశం అన్నారు. బండ ప్రకాష్ డిప్యూటీ చైర్మన్‌గా ఉన్నతమైన సేవలు అందించి ఆ పదవికి, తెలంగాణ శాసన మండలికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# వర్షపు బురద గుంటలు అలాగే !

## సీజనల్ వ్యాధులు షరా మామూలే!

పరకాల- ప్రభాతవార్త



లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీటితో నుండిన బురద గుంటలు మురిగి పోయాయి. ఆ ప్రాంతాలలో దోమలు స్థావరాలుగా ఏర్పాటు చేసుకున్నాయి. అవి అనునిత్యం దాడులకు పాల్పడుతూ ప్రజలు వ్యాది గ్రస్తులను చేస్తూన్నాయి. అలాంటి బురద గుంటలో లోతట్టు ప్రాంతాలలోని జనాలలో కనీసం ఇంటికి ఒకరైనా వ్యాది గ్రస్తులు ఉంటున్నారు. కొందరు వాంతులు విరోచనాలతో బాదపడుతుంటే. మరికొందరు మల్లేరియా, డయేరియా లాంటి రోగాలతో అలమటిస్తున్నారు. ఒక్క వర్షపు నీటి చుక్క కూడా బురద గుంటలో నిల్వ ఉండకూడదని అలా నిలిచి నీటిని సైడ్ కాలువల్లోకి మళ్లించాలని పరకాల మున్సిపల్ కమీషనర్ ఆదేశించినప్పటికీ సఫాయి జవాన్లు ఆయా ప్రాంతాలలోని బురధ గుంటలు నీటిని సైడు కాలువల్లోకి మళ్లించిన దాఖలాలు లేవని ఆయా ప్రాంతాల వాసులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వ్యాధులతో సతమతమవుతున్న ప్రజానీకానికి కొత్త విపత్తు డెంగ్యూ వ్యాధి వస్తున్న వార్తలతో జనం జరుపుకుంటున్నారు. కరోనా కంటి భయంకరమైన వైరస్ డెంగ్యూతో ఆందోళనకు గురవుతున్నారు. కరోనా కాలంలో ఎదుర్కొన్న విపత్కర పరిస్థితులను తలుచుకొని జరుపుకుంటున్నారు. అన్న పనాదులు కరువైన ఆ రోజులను గుర్తు చేసుకొని దేవుడా! అలాంటి విపత్తు రాకుండా చూడూ అంటూ వేడుకుండుటన్నారు. కాగా ప్రభలుతున్న సీజన్ అరికట్టడానికి నివారణ చర్యలకు శ్రీకారం చుట్టాలని లోతట్టు ప్రాంతాల వాసులు, పురపాలక సంఘ పాలకులను డిమాండ్ చేస్తున్నారు. అసలు పురపాలకులు ఉన్నారనా అని బాదిత ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు.




# ఇంటి ముందు ఉన్న బండేడ్లు మాయం

## - పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

చంద్రుగొండ, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:

చంద్రుగొండ మండలంలో ఇంటి ముందున్న బండెడ్లు మాయమైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన గుండారపు నాగేశ్వరరావుకు చెందిన బండి ఎడ్లను రోజు మాదిరిగానే తన ఇంటి ముందు కట్టేసుకొని ఉన్న ఎడ్లను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తోలుకపోవడంతో తెల్లవారిన తర్వాత ఇంటి ముందున్న ఎడ్లు కనపడలేదు. దీంతో నాగేశ్వరరావు ఆందోళన చెందాడు. చుట్టూ పక్కల వారిని గ్రామంలో పలువురిని అడిగిన ప్రయోజనం లేకపోవడంతో నాగేశ్వరరావు ఆదివారం పోలీసులను ఆశ్రయించాడు. అనంతరం మీడియాకు తన గోడు వెళ్లబోసుకున్నాడు. వాటి మీదనే జీవనోపాధి పొందుతూ జీవనం సాగిస్తున్నామని, ఎడ్లను దొంగలు తోలుకెళ్లడంతో జీవనోపాధి కోల్పోయానని కన్నీటి పర్యంతమయ్యాడు. తనకు ఇదనదరు కుమార్తెలు ఉండగా ఇద్దరుకు ఉన్నదంతా అమ్మి పెళ్లిళ్లు చేసి పంపించడంతో కుటుంబ పోషణ కోసం కూలీనాలి చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా తమ ఇదనదరు కూతుళ్ల జత ఎడ్లను కొనిపెట్టి గ్రామంలోనే రైతులకు అరక, 10 లే 20 బొచ్చెలు ఇసుక కావాల్సిన



వారికి కిరాయిలకు తోలుతు వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తున్నాడు. అలాంటి ఎడ్లను దొంగలు దొంగలించడంతో కుటుంబం బజారున పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని దొంగతనానికి గురైన బండి ఎడ్లను వెతికి అప్పగించాలని వేడుకున్నాడు. ఇదిలా ఉండగా రేపల్లెవాడ గ్రామపంచాయతీలో పదుల సంఖ్యలో బేరగాళ్ల చుట్టూ పక్కల మండలాల నుంచి పశువులు మేకలను క్రయవిక్రయాలు చేస్తూ కొత్తగూడెం, తిరువూరు పండితాపురం సంతల్లో అమ్ముతూ ఉంటారు. అందులోనే భాగంగా ప్రతీ శనివారం అదే గ్రామంలో నుంచి పలు వాహనాల్లో పశువులను, మేకలను తరలిస్తుంటారు. అలాంటిది శనివారం రాత్రి ఇంటి ముందున్న ఎండ్లను అపహరణకు గురికావడం చూస్తే ఖచ్చితంగా అదే గ్రామానికి చెందిన కొందరు ఉండి ఉంటారని గ్రామస్తులు పలువురు ఆరోపిస్తున్నారు. అదే గ్రామంలో గతంలో పత్తి , మిర్చి, పశువులను దొంగిలించి పట్టుబడిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. అలాంటి వాటిని కూడా గ్రామ పెద్దల సమక్షంలో జరిమానాలు విధించిన ఘటనలు ఉన్నాయి. చూడాలా మరి మన పోలీసులు దొంగలను పట్టుకొని నాగేశ్వరరావుకు న్యాయం చేస్తారని కోరుకుందాం... అలానే దొంగతనాలకు పాల్పడుతున్న వారిని కటకటాల పాలు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ముదిరాజ్‌లను తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌ది

**-కడిపికొండలో ముదిరాజ్ కమ్యూనిటీ భవన్‌కు శంకుస్థాపన**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

బీసీలకు ఆత్మ గౌరవ భవనాలతో బీసీలకు అండగా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. 45వ డివిజన్ కడిపికొండలో దాదాపు 50లక్షల నిధులతో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో కలిసి ముదిరాజ్ కమ్యూనిటీ భవన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుంటుపడ్డ కులవృత్తులకు చేయూతనిస్తూ బీసీలకు అండగా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే నన్నారు. ముదిరాజ్ సోదరులు ఉమ్మడి రాష్ట్రంలో కులవృత్తి లేక పల్లెలు వెలవెలబోయి వలసలు బోయిన చిత్రను తీరగరాసి గొప్పగా చెరువులు, రిజర్వాయర్లను బాగు చేసుకొని నేడు మహనీలి విప్లవం సృష్టించి ప్రపంచ దేశాలకు కులవృత్తి ద్వారా చేపలను ఎగుమతి చేస్తూ ఆర్థికంగా బలోపేతం చేసిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు, ఇతర ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేడియో వ్యాఖ్యతల సమస్యలను పరిష్కరించండి



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

రేడియో వ్యాఖ్యాతల సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా రేడియో క్యాజువల్ అనౌన్సర్స్ అండ్ క్యాజువల్ కాంపేరియర్స్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షుడు మోటె చిరంజీవి అన్నారు. హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో ఆల్ ఇండియా రేడియో క్యాజువల్ అనౌన్సర్స్ అండ్ క్యాజువల్ కంపేరియర్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు మోటె చిరంజీవి మాట్లాడుతూ క్యాజువల్ అనౌన్సెర్, క్యాజువల్ కాంపెరియర్స్ సమస్యలను అధికారులు పరిష్కరించాలని కోరారు. రేడియో కేంద్రంలో మౌళిక సదుపాయాలకు కల్పనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రేడియో కేంద్రంతో పాటు క్యాజువల్ అనౌన్సర్, క్యాజువల్ కాంపేరి యర్స్ ఎదుర్కొంటున్న పలు సమ స్యలను చర్చించారు. ఈ కార్య క్రమంలో వరంగల్ ప్రధాన కార్య దర్శి హర్షం సదానందం, గౌరవ అధ్యక్షుడు మొగిళిచర్ల జనార్ధన్, ఉపాధ్యక్షుడు గాదె శ్యామ్, కోశాధికారి పింగిళి కుమార్, ప్రచార కార్యదర్శి సందేల కిషోర్, సాంస్కృతిక కార్యదర్శి పరాంకుశం శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉంటాం:చీఫ్‌విప్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉంటామని ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమన శాసన సభ్యులు టీఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేటకు చెందిన రైల్వే విశ్రాంత ఉద్యోగులను ఆయన సొంత ఖర్చులతో యాదాద్రి దర్శన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి జెండా ఊపి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి, జెండా ఊపి ఆదివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగులకు కావలసిన అన్ని సౌక ర్యాలు ప్రభుత్వం తరపున కల్పి స్తున్నామని అన్నారు. ఇప్పటికే కేయూ రిటైర్డ్ ఉద్యోగులు, ఎల క్ట్రికల్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఉద్యో గులకే, మరికొన్ని డిపార్ట్మెంట్‌లో స్పందించి రిటైర్డ్ ఉద్యోగులకు సొంత భవనాలు రి క్రియేషన్ యాక్టివిటీషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక బాధ్యతగల ప్రజా ప్రతినిధిగా, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నా రు. రైల్వే విశ్రాంతి ఉద్యోగులకు యాదాద్రి దర్శన్ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, కార్పొరేటర్లు రిటైర్డ్ ఉద్యోగులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# మల్లయ్యకు నివాళ్లర్పించిన నాయకులు



నర్సంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

బీసీ ఐక్య కులాల హక్కుల పరిరక్షణ సమితి నర్సంపేట డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సాంబరాజు, మల్లేశం భయ్యా నారాయణ ఆధ్వర్యంలో బీసీ కులాల ఆపద్బాంధవుడు సర్దార్ ఏ ఎల్ మల్లయ్య చిత్రపటానికి నర్సంపేట పట్టణ అంబేద్కర్ సెంటర్లో ఆవిష్కరించి వారికి పూలమాల అలంకరించి హాజరైన బీసీ కులాల హక్కుల పరిరక్షణ సమితి వివిధ కులాలకు సంబంధించిన వారి సమక్షంలో శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బీసీప కులాల హక్కుల పరిరక్షణ సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు డా.భయ్యసాంబమూర్తి, నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ కంటి రజిని కిషన్, నర్సంపేట పట్టణ గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుంటి సంజీవ, వివిధ కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హన్మకొండ వార్త

### ఆత్మ రక్షణకు కరాటే దోహదపడుతుంది

**విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ అవసరం- చీఫ్ విప్**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఆత్మ రక్షణకు కరాటే దోహదపడుతుందని, విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ అవసరమని ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ శాసన సభ్యులు టిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హన్మకొండలోని తార గార్డెన్‌లో జరుగుతున్న ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్‌ని 2023 పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను దత్తత తీసుకున్న ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఆత్మరక్షణ మెలుకువలు నేర్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి, సుందర్రాజుయాదవ్, శ్రీధర్‌రావు, కరాటే కోచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్దే కేసిఆర్ లక్ష్యం

దుగ్గొండి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గ్రామాల అభివృద్దే లక్ష్యమని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని నాచినపల్లి నుండి కొమ్మాల వరకు రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు మట్టి రోడ్లతో ఇబ్బందులు పడకుండా ఉండాలని పనులు చేస్తున్నామన్నారు. వర్షాకాలంలో ప్రయాణికులు బాటసారులు రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండాలని రోడ్డు పనులు చేయిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగ రాజిరెడ్డి, సొసైటి వైస్ చైర్మన్ గుడిపెల్లి ధర్మారెడ్డి, ఎంపిటిసి మమత మోహన్, మాజీ సొసైటి చైర్మన్ గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి, కొమ్మాల ఎంపిటిసి వాంకుటోతు గోపాల్, నాయకులు, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుండి మహిళాక్రీడోత్సవాలు ప్రారంభం

దుగ్గొండి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నామని ప్రశాంతి మండల సమాఖ్య అధ్యక్షురాలు అన్నారపు రజిత, ఏపిఎం గుజ్జుల రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ ఈ క్రీడలు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. మండల కేంద్రం స్పోర్ట్స్ యూత్ క్లబ్ ప్రాంగణంలో 27, 28, 1, 2 రోజులలో ఆటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఆటలకు గ్రామాల నుండి మహిళలు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పాల్గొన్నారన్నారు.

# మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి కృషి

నల్లబెల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా అన్ని విధాల తన వంతుగా కృషి చేస్తానని ఆ సంఘం డివిజన్ కార్యదర్శి నాడెం శాంతికుమార్ పేర్కొన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కస్తూరి రవీందర్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శాంతి కుమార్ మాట్లాడుతూ మున్నూరు కాపులు తెలంగాణ ఉద్యమంలో ముందుండి అనేక కార్యక్రమాలు చేపట్టారని అలాంటి కాపుల పరిస్థితి వెనుకబడినట్లే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు. అనంతరం అన్ని గ్రామాలలోని గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని సంబంధిత కుల సంఘ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తమవంతు సహాయం గా ఐదువేల రూపాయలను ఆయన అందజేశారు. అదేవిధంగా రాష్ట్ర నాయకుడు కొండా దేవయ్య, మిగతా నాయకులతో మాట్లాడి



భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు మండల ప్రధాన కార్యదర్శి కొలగాని రామారావు, ఉపాధ్యక్షులు పెరుగు కృష్ణమూర్తి, మండల కోఆర్డినేటర్ మేడిపల్లి సుధాకర్, ఆకుల మధు, జిల్లా కమిటీ సభ్యులు జంగిలి వద్య, మేడిపల్లి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూముల్లో అక్రమంగా బోర్ల తవ్వకాలు

### -పట్టించుకోని అటవీశాఖ అధికారులు



నల్లబెల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

అక్రమంగా అటవీ భూములతో పోడు భూముల్లో బోర్లు తవ్వుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోని సంఘటన మండలంలోని ఆసరవెల్లి శివారు చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మండలంలోని ఆసరవెల్లి శివారు అటవీ భూములు, పోడు భూముల్లో గత కొంత కాలంగా రాత్రి వేళ అక్రమంగా బోర్లు వేయించు కుంటున్నట్లు అదేవిధంగా రెండు మూడు చోట్ల భారిబావి తవ్వితే నీళ్ల పడకపోవడంతో మరోచోట సుమారు 500 ఫీట్ల లోతు బోర్లు తవ్వుతున్న సంబంధిత అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని సమీప గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత తంతు జరుగుతున్నా అటవీశాఖా అధికారులు నియంత్రించకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా కొంత మంది పోడు రైతులను బోర్లు వేస్తున్నా పట్టించుకోని అటవీశాఖాధికారులు మరికొంత మంది వేసే ప్రయత్నం చేసినా వారిని అడ్డుకుంటున్నారు. దీనిపై మతలబు ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏదేమైనప్పటికి ఇలా అక్రమంగా బోర్లు తవ్వు కుంటున్న వ్యక్తులపై సంబంధిత అటవీశాఖాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**కఠిన చర్యలు తీసుకుంటాం...**

అక్రమంగా పోడు భూములతో పాటు అటవీ భూముల్లో బోరు బావులు తవ్వినట్లయితే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు కేసులు నమోదు చేస్తామని సంబంధిత అటవీశాఖాధికారులు పేర్కొన్నారు. బోర్లు తవ్వుతున్న సమయంలో సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు.

# ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణ

నల్లబెల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో భాగంగా ప్రతి గ్రామంలోని అంతర్గత రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు స్థానిక జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామంలో నూతనంగా మంజూరి అయినా సీసీ రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ పూలసింగ్ అధ్యక్షతన జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అనేక సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు ఆమె పేర్కొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవతో గతంలో ఎన్నడు లేని విధంగా కోట్ల రూపాయలు వెచ్చించి మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ రోడ్లను



ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే ఈ అభివృద్ధి పనులు సాధ్యం అవుతున్నాయని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గంద్యె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, టిఆర్ఎస్‌కేవి జిల్లా నాయకులు గోనె యువరాజు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా క్రీడోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



నర్సంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ప్రతి సంవత్సరం మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలు నిర్వహించే క్రమంలో నర్సంపేట డివిజన్‌లో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గత సంవత్సరం నుంచి మహిళల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా మహిళలకు క్రీడలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేటి నుంచి డివిజన్‌లోని ఆరు మండలాల్లో ఆయా మండల కేంద్రాల్లో మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ముఖ్యంగా మహిళలకు కబడ్డీ, కోకో, తాడులాగుడు, చెస్, క్యారం లాంటి క్రీడలను నిర్వహించనున్నారు. మండల స్థాయిలో పోటీలు నిర్వహించిన అనంతరం ప్రథమ స్థానంలో నిలిచిన జట్లకు మార్చి ఐదున నర్సంపేటలో డివిజన్ స్థాయి పోటీలు నిర్వహిస్తారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేస్తారు. ఇందులో భాగంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్‌లతో కలిసి గౌట్ జూనియర్ కళాశాల ఆవరణంలో క్రీడా స్థలాన్ని పరిశీలించారు. వీరితో పాటు టిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు రాయిడి దుశ్యంత్‌రెడ్డి, చెన్నారావుపేట ఎంపిపి యుగేందర్‌లు ఉన్నారు.

# నర్సంపేట వార్త

## మహిళా క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి



నల్లబెల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

నేటి నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రారంభం కానున్న మహిళా క్రీడోత్సవాలను విజ యవంతం చేయాలని నల్లబెల్లి జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొ న్నారు. నేడు జరిగే క్రీడోత్సవాల సందర్భంగా ఆదివారం ఆమె మండల కేంద్రంలోని ప్రభుత్వ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. క్రీడా ప్రాంగణంలోని సౌకర్యాలను అడిగి తెలుసుకోవడంతో పాటు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించడంతో పాటు క్రీడలలో రాణించి సంపూర్ణ ఆరోగ్యాన్ని స్నేహ సంబంధాలను పెంపొందించుకోవాలన్నారు. కబడ్డీ, కోకోలతో పాటు తదితర క్రీడలను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మహిళల కోసం నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ క్రీడలను మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, మథర్ థెరిస్సా మండల సమాఖ్య అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి, వెలుగు ఏపీఎం సునిత, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, టిఆర్ఎస్‌కేవి జిల్లా నాయకులు గోనె యువరాజు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిజెపి నాయకులు

నర్సంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



పట్టణంలోని 13వ వార్డుకు చెందిన మద్దబోయిన రాజశేఖర్ ఇటీవల మరణించగా ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయ కులు ఇట్టి విషయం తెలిసిన రాష్ట్ర బిజెపి నాయకులు మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి బిజెపి పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, శక్తి కేంద్ర ఇంచార్జి కందగట్ల నాగరాజు, నాగరాజు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, రామాంజనేయులు, యువ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, 154 బూత్ అధ్యక్షులు నరేష్, పాల్గొన్నారు.

## తోపనగడ్డ తండాలో ముగ్గురిపై కేసు నమోదు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

భర్తపై దాడికి పాల్పడిన భార్య, భార్య సోదరుడు, తండ్రిపై కేసులు నమోదు అయిన సంఘటన చెన్నారావుపేట పోలీసుస్టేషన్ పరిధిలో నెలకొంది. ఎస్ఐ తోట మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తోపనగడ్డతండా గ్రామానికి చెందిన బాదావత్ బాలుపై ఈ నెల 21వ తేదిన అతని భార్య అరుణ, భార్య సోదరుడు సాగర్, తండ్రి నర్సింహులు కర్రలతో దాడి చేయడంతో బాలు తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాలు ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# కుమారస్వామి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కుమారస్వామి మృతి తీరనిలోటు అని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత సీతారాం నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కుమారస్వామి సంతాప సభా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహి ఒచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీతారాం నాయక్ హాజరై మాట్లాడారు. ముందుగా కుమారస్వామి చిత్రపటానికి పూల మాల వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రపజలు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ.. నల్లెల్ల కుమార స్వామి మరణం కాంగ్రెస్ పార్టీకి





తీరని లోటు అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ములుగు జిల్లా సాధనలో తన వంతు పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో కీలకంగా మారి, సీతక్క గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన కుమారస్వామి మరణం చాలా బాధాకరం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసి, తన మంచితనంతో, మానవత్వంతో అందరికి దగ్గరయి అన్ని వర్గాల ఇష్ట నాయకుడిగా పేరు, ప్రఖ్యాతులు సంపాదించి, గత రెండు సంవత్స రాల నుండి క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ.. ఈనెల 23న మరణించడం చాలా దురదృష్టకర మని అన్నారు. కుమార స్వామి ఆలోచనలు, ఆశయాలను కొనసాగి స్తామని తెలుపుతూ వారికివే మా ఘన నివాళులు అర్పిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, పాలడుగు వెంకటకృష్ణ, జెట్టి సోమయ్య, జంపాల చంద్రశేఖర్, ఎంపీటీసీ గోపిదాసు, ఏడుకొండలు, యూత్ అధ్యక్షులు చింత క్రాంతి, సూదిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, గొగినేని వెంకటేశ్వర్ రావు, గాంధార్ల వేణు, సింగపురం కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కంఠం మహేశ్వర స్వామి ఆలయానికి విరాళం

**-భూక్యా సుమలత సక్కనాయక్ దంపతుల ఆర్థిక సహాయం**

**గోవిందరావుపేట, ప్రభాతవార్త ::**



గోవిందరావుపేట మండలంలోని పసర రాంపూర్ శివారులో గౌడ కులస్తులకు వారి ఆరాధ్యదైవం కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి పసర గ్రామానికి చెందిన భూక్య సుమలత సక్కనాయక్ దంపతులు ఆలయ నిర్మాణం కోసం రూ.10,116ల విరాళాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం గౌడ్ సంఘం అధ్యక్షుడు జక్కు రాజుగౌడ్, గౌడ సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ .. వారికి కంఠ మహేశ్వర స్వామి ఆశీస్సులు వారికి వారి కుటుంబసభ్యులకు ఎల్లవేళలా ఉంటాయని, ఆ దేవుడు ఎప్పుడు చల్లంగా చూడాలని ఆకాంక్షించారు. ఈ క్యాక్రమంలో పసర గౌడ సంఘం అధ్యక్షులు జక్కురాజుగౌడ్, బుర్ర వేణుగౌడ్, మద్దినేని రామరాజు, జక్కు రవిగౌడ్, దోనికల మల్లికార్జున్‌గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, బూర సురేందర్, బొమ్మగాని జగదీష్‌గౌడ్, మెరుగు సత్యనారాయణగౌడ్, జక్కు రణవీర్, బుర్ర శ్రీను, జక్కు రాజమౌళి, జక్కు భిక్షపతి, పూజారి నర్సయ్య, నాతి సూరయ్య, జక్కు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# సెలవు రోజు కూలీగా సబ్ రిజిస్ట్రార్

**ములుగు రూరల్ ప్రభాతవార్త:** వ్యవసాయంపై మక్కువ ఉద్యోగానికి ఆటకం కాకూడదని భావించే ములుగు భూపాలపల్లి జిల్లా సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఎప్పటిలాగే సెలవురోజు కూలీగా మారారు. ములుగు మండలం రాయినిగూడెంలోని మిర్చి చేనులో ఆదివారం రోజున కూలీ పనికి వెళ్ళారు. గ్రామంలో చేరుకుల శ్రీలత సాంబయ్య దంపతుల మిరువ తోటలో కూలీలతో కలిసి మిర్చి కోశారు. మధ్యాహ్నం వారితో కలిసి భోజనం చేశారు. రోజంతా పని చేసినందుకు గాను వచ్చిన కూలీ డబ్బులు రూ.250కు మరికొన్ని కలిపి మరొక పేద కూలీకి అందించారు. సబ్ రిజిస్ట్రార్ అంటే పెద్ద అధికారి తన కార్యాలయంలో తను చెప్పిందే వేదం, కార్యాల యంలో పనిచేసే సిబ్బంది అధికారి గీసిన గిరి దాటరు. గనుమంటి అధికారి ప్రతి సెలవు రోజున వ్యవ సాయ కూలీ పనులకు వెళుతుంటే



ఆమెను ఆదర్శంగా తీసుకుని తన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సహ ఉద్యోగి ఆఫీస్ సబార్డినేటర్‌గా పని చేసే నీలమ్మ తమ అధికారిని తస్లీమాను ఆదర్శంగా తీసుకుని ఆదివారం సబ్ రిజిస్ట్రార్ తస్లీమాతో కలిసి కూలీ పనికి వెళ్ళారు.

## నూతన వధూవరులు ఆశీర్వదించిన మండల బిఆర్ఎస్ పార్టీ నేతలు



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** మంగపేట మండలం బోర్ నర్సాపూర్ గ్రామానికి చెందిన నూతిలకంటి సత్యవతి వెంకయ్య(లేటు) మూడవ కుమారుడైన రాజు ప్రవళిక వారి స్వగృహమైన బోర్ నర్సాపూర్ గ్రామంలో జరిగిన రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ, సర్పంచ కుడుముల లక్ష్మీనరాయణ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజయాదవ్ బోర్ నర్సాపూర్ గ్రామకమిటీ అధ్యక్షులు రావుల రమణ, మల్లూర దేవస్థాన డైరెక్టర్ యర్రం శెట్టి రామకృష్ణ, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, మండల యూత్ నాయకులు జానపట్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



**మంగపేట రూరల్ ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర మహాసభ మార్చి 4న ఉదయం 9 గంటలకు తెలంగాణ సరస్వత పరిషత్ హాల్ హైదరాబాద్‌లో యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. వ్యవస్థాపకులు డాక్టర్ జె.బి.రాజు, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ప్రేమకుమార్, సి.హెచ్.అవిలయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో సంఘం ముందుకు తీసుకోవడానికి ప్రణాళిక మరియు దళిత, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కార్యాచరణకై మన జీవన స్థితిగతులపై మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శి దిగొండ కాంతారావు తెలిపారు. ఇట్టి కార్యక్రమ కరపత్రం రిజీల్ చేయడం జరిగింది. సంఘ నాయకులు అన్ని వర్గాల వారు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ దాత సంఘ నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి బసారి హరికృష్ణ, మంగపేట గ్రామ అధ్యక్షుడు దాసరి ఎల్లయ్య, సంఘ ముఖ్య నాయకులు గుగ్గిళ్ళ సురేష్, దిగొండ నర్సింహారావు, బుర్గుల దాసరి ఎల్లయ్య, సంఘం ముఖ్య నాయకులు గుగిళ్ళ సురేష్, దిగొండ నర్సింహారావు, బూర్గుల సతీష్, కస్ప ముకుందాం, కూకట్ల శ్రీను, గంగెర్ల శ్రీను, దాసరి రాము, సునారి రాజేష్, తదితరులు పాల్గొని కరపత్రం విడుదల చేశారు.

## కరపత్రాలు ఆవిష్కరణ

**మంగపేట ఫిబ్రవరి26, ప్రభాతవార్త**

తెలంగాణా రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దీగొండ కాంతారావు ఆదివారం కోరారు, తెలంగాణా రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మార్చి 4న హైదరాబాద్‌లో యువజన సంఘం ఆధ్వర్యంలో జరగనుందని ఆయన తెలిపారు.తెలంగాణా రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు జే.బీ.రాజు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కే.ప్రేమ్‌కుమార్, సిహెచ్ అవిలయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో సంఘం ముందుకు తీసుకెళ్ళడానికి ప్రణాళిక మరియు ధళిత, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కార్యచరణకై మన జీవన స్థితిగతులపై మహా సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని అని జిల్లా ప్రధాన కార్యదర్శి దీగొండ కాంతారావు తెలిపారు. అనంతరం సంఘ సభ్యుల ఆధ్వర్యంలో కరపత్రాన్ని విడుదల చేశారు. సంఘం నాయకులు అన్ని వర్గాల వారు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కేంద్రంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహదాత సంఘం నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి బాసరి హరిక్రిష్ణ, మంగపేట గ్రామ అధ్యక్షులు దాసరి ఎల్లయ్య , ముఖ్య నాయకులు గుగ్గిళ్ళ సురేష్, దీగొండ నర్సింహారావు, భూర్గుల సతీష్, కస్ప ముకుంధం, కూకట్ల శ్రీను, గంగెర్ల శ్రీను, దాసరి రాము, సునారి రాజేష్ తదితరులు పాల్గొని కరపత్రాన్ని విడుదల చేశారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మృత దేహానికి ఘన నివాళి

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** మంగపేట మండలం గ్రామానికి చెందిన ప్రధానోపాధ్యాయుడైన హెచ్‌వివిఎస్ ప్రసాద్(52) అనారోగ్యంతో మృతి చెందగా ఆ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ వారి స్వగృహమైన మంగపేట గ్రామంలో ప్రసాద్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి



పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ఆ దేవున్ని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితోపాటు గుండేటి రాజుయాదవ్, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, మండల యూత్ నాయకులు జానపట్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ నమూనాలను పరిశీలించిన మంత్రులు

**పాలకుర్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

మండలంలోని బమ్మెరలో ప్రతిష్టించనున్న పోతన, సరస్వతి దేవి విగ్రహ నమూనాలను పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యేలు శంకర్‌నాయక్, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిలతో కలిసి మంత్రి దయాకరరావు, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఇంటాక్ కన్వీనర్ పాండురంగారావు ఇతర నాయకులు, అధికారులు సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ దాదాపు 3కోట్లతో 22అడుగుల పోతన పంచలోహ విగ్రహాన్ని, ఐదు అడుగుల సరస్వతి మాత పంచలోహ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆ విగ్రహాల నమూనాలను ప్రస్తుతం రాజ్‌కుమార్ ఉడయార్ సిద్ధం చేస్తున్నారని చెప్పారు. అత్యంత ఆకర్షణీయంగా నాణ్యతగా, చూడ ముచ్చటగా విగ్రహాలలో ప్రాణం ఉట్టిపడేలా సిద్ధం చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఆవిగ్రహాలు పూర్తికాగానే వాటిని బమ్మెరలో ప్రతిష్ఠిస్తామని మంత్రితెలిపారు. రాష్ట్రంలో ఒక్క యాదాద్రి మాత్రమే కాదని, వేములవాడ, పాలకుర్తి, భద్రకాళి ఐలోని, కొమురవెల్లి, సన్నూరు, నాంచారి మడూరు ఇలా అతిపురాతన, కాయతీ కాలం నాటి దేవాలయాల పునరుద్ధరణ, జీర్ణోద్ధరణ జరుగుతున్నదని, ధూప దీప నైవేద్యాలకు నోచని చిన్నచిన్న గుడులు గోపురాలు కూడా ఈరోజు కళకళ లాడుతున్నాయని మంత్రులు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పాలకుర్తి, బమ్మెర, వల్మిడి కారిడార్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నాం అన్నారు. ఈ మూడు దేవాలయాల పేరున రూ.62.50కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఇక్కడ ఆదికవి సోమనాథుడు పుట్టాడని, పక్కనే బమ్మెరలో పోతన పుట్టాడని, రామాయణం రాసిన వాల్మీకి, పక్కనే వల్మిడిలో కొంతకాలం ఉండి మునుల గుట్టల తపస్సు చేశాడట అని తెలిపారు. పాలకుర్తి కవులు, కళాకారులకు పుట్టినిల్లు అని, వారంతా మనవాళ్లు కావడం మన అదృష్టం అన్నారు. వారు నడిచిన ఈ నేలలో మనమంతా జన్మించడం మన పూర్వజన్మ సుకృతం అన్నారు. ప్రత్యేకించి పాలకుర్తి నియోజకవర్గంకు చెందిన వాడు కావడం తనకు గర్వకారణంగా ఉందని మంత్రి తెలిపారు. తెలుగు కవిత్వంలో ఇంత గొప్పకవులు పండితులు ఇక్కడి వారే కావడం ఈ నేల చేసుకన్న పుణ్యమని మంత్రులు అన్నారు.



# బండి సంజయ్ ఒక పిచ్చోడు..!

## -కేటీఆర్ సభను జయప్రదం చేయాలి

## -ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 26ప్రభాతవార్త :**

సోమవారం వేలేరు మండలంలో జరిగే మంత్రి కేటీఆర్ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌ఫూర్ డివిజన్‌కేంద్రంలోని చింతకుంట్ల నరేందర్‌రెడ్డి నివాస ఆవరణలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడారు. ఈనెల 27(సోమవారం) వేలేరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు మంత్రి కేటీఆర్ విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయడానికి తాను ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్‌సారయ్య కృషిచేస్తున్నామన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని తెలంగాణ హక్కులను కాపాడుటకు కేసీఆర్ ఎంతో కృషిచేస్తున్నారని ఇతర పార్టీలకు ఆ ఆలోచన ఉండదన్నారు. వివిధ రాజకీయ పార్టీలు పాదయాత్రలు చేస్తూ సీఎం కేసీఆర్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. సమస్యలున్నా తప్పులు ఉన్నా వారి దృష్టికి వచ్చినప్పుడు సీఎం దృష్టికి తీసుకరావాలి కానీ విమర్శించడం సరికాదన్నారు. ఇక బీజేపీ వల్ల రాష్ట్రానికి ఏమీ లాభం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ప్రాజెక్టులు, కేంద్రీయ విద్యాలయాలు తీసుకరాలేదని ఎద్దేవా చేశారు. అదేవిధంగా విభజన హామీలను నెరవేర్చలేని చవటలు బీజేపీ నాయకులు అన్నారు. అందులో ముఖ్యంగా బండిసంజయ్‌ను ప్రజలు జోకర్‌గా చూస్తున్నారన్నారు. బీజేపీ నాయకులు చేతగాని దద్దమ్మలని, తెలంగాణ వ్యతిరేకులని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం ఇప్పట్లో నిద్రలేచే పరిస్థితి లేదని వారిని ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. బీజేపీ వాళ్లు దేవుళ్లపేరుతో రాజకీయం చేస్తున్నారన్నారు. షోడషపల్లి దగ్గరలో వేలేరు మండలంలో జరిగే కేటీఆర్ సభకు లబ్ధిపొందిన వారు కృతజ్ఞత తెలుపడానికి తప్పక రావాలని కోరారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, ఇతర రాష్ట్రాల సీఎంలు మెచ్చుకున్నారన్నారు. రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి చెదండంతో ఐరాస మెచ్చుకున్నదన్నారు. అసలు ప్రతిపక్షాలే లేవని వారు అధికారంలోకి వస్తే ఏమి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్‌సారయ్య, జిల్లా జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, డాక్టర్ సుగుణాకర్‌రాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, ఉపాధ్యక్షులు అనుమాల మల్లేశం, గాదె చంద్రయ్య, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, జిల్లానాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి, పోలెపల్లి రంజీత్‌రెడ్డి, రాజేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందచేసిన నాగపురికిరణ్



**జనగామ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

జనగామ మండలం శామీర్‌పేట గ్రామానికిచెందిన మోడెపు రాజు ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మరణించగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోపా అధ్యక్షులు మేకపోతుల ఆంజనేయులు, గోపా జిల్లా ఉపాధ్యక్షులు బైరగోని శ్రీనివాస్, మాచర్ల ప్రభాకర్, దూడల రాజసంపత్, మాజీసర్పంచ్ బనుక భిక్షపతి, సంజీవులు, మాజీ ఎంపీటీసీ పత్తి కిష్టయ్య, బీఆర్ఎస గ్రామశాఖ అధ్యక్షులు డానియల్, సుదగాని సంజు, మార్కు ఉపేందర్, దూడల జంపన్న, వీరయ్య, సత్యనారాయణ, బాలయ్య, వెంకటేశ్, సాయిలు, సుధాకర్, ఉదయ్ కుమార్, అరవింద్ పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం



**చిల్పూర్, ఫిబ్రవరి 26ప్రభాతవార్త :**

శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 26నుంచి మార్చి 5వ తేదీ వరకు జరుగుతాయని ఈసందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో ఎన్.వెంకట్రావు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సావిత్రి శ్రీరంగాచార్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీవేంకటేశ్వరా స్వామికి తోళక్కము వేదమంత్రాలతో అర్చకులు



**చిల్పూర్, ఫిబ్రవరి 26ప్రభాతవార్త :**

శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్స వాలలో భాగంగా మొదటిరోజు ఆదివారం సాయంత్రం తోళక్కము వేదమంనరతాలతో అక్షకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, దేవాలయ ఈవో ఎన్.వెంకట్రావు, చిల్పూర్ గ్రామసర్పంచ్ యు.రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ పి.మహేందర్, ఎంపీపీ సరిత బాల రాజు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్య లు, వేదాంతం మురళీధర్ ఆచార్యులు, సముద్రాల కృష్ణమాచార్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సిఐటియులో చేరిన మార్కెట్ సెక్యూరిటీ కార్మికులు

మామునూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 26:

వరంగల్ నగరంలోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహించే కార్మికులు అధిక సంఖ్యలో చేరారు. జిల్లా సిఐటియు కమిటి తెలిపిన వివరాల ప్రకారం మాసాని భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాలోతు సాగర్ ముక్కెర కుమారస్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఎంతో న్యాయం చేస్తారని అనుకుంటే తీరని అన్యాయ చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మికులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మంగపేట బీఆర్ఎస్‌లో ముసలం

**మంగపేట ఫిబ్రవరి26, ప్రభాతవార్త**

అధికార బిఆర్ఎస్ పార్టీలో చాపకింద నీరులా అసమ్మతి తయారవుతుంది. అనేక సంవత్సరాలు తెలంగాణా కోసం ఉద్యమం చేసి పార్టీ జెండాను మోసిన మాకు బిఆర్ ఎస్ పార్టీలో ప్రాధాన్యత లేదని కనీసం తమకు నాయకులు వస్తుంటే సమాచారం ఇవ్వడం లేదని, కార్యక్రమాలు జరిగితే పిలవడం లేదని మేము చేసిన పోరాటాలతోనే కొందరు నాయకులు పదవులను అనుభవిస్తున్నారని దీనిని ఉపేక్షించేది లేదని ఈసమస్యను అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళాలని ఆదివారం మంగపేట మండల కేంద్రంలోని ఎండీ అఫ్జల్ ఇంటి ఆవరణలో మహిళా నాయకురాలు కాటూరి సుగుణ ఆధ్వర్య ంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని ఉధ్యమ కారులు సుమారు 50మంది హాజరై వారి సమస్యలపై చర్చించారు.తెలంగాణా రాష్ట్రంలో నేడు ఉధ్యమకారుల పరిస్థితి ఆంధోళన కరంగా ఉందని నాయకులు తమకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని నాయకులు వస్తే తమకు సమాచారం ఇవ్వడం లేదని, కనీసం కార్యక్రమాలు జరుగుతుంటే తమను పలవడం లేదని కొందరు నాయకులు ఈవిధంగా వ్యవహరించడం వల్ల తమ మనోభావాలు దెబ్బతినే విదంగా ఉన్నాయని ఈవిషయాన్ని జిల్లా, రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. తెలంగాణా ఉధ్యమంలో అనేక సమస్యలు ఎదుర్కొని ఉధ్యమంలో ఇబ్బందులు పడ్డామని తెలంగాణా కోసం ఎటువంటి పోరాటాలకు బయపడలేదని వారు పేర్కొన్నారు. నాడు ఉధ్యమంలో లేని వాళ్ళు నేడు పెత్తనం చేస్తున్నారని విమర్శించారు. వచ్చే నెల తెలంగాణా ఉధ్యమకారులం అందరం కలిసి కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ ఫంక్షన్ హాల్‌లో 5వ తేదీన ఉన్న సమస్యలపై చర్చించుకున్న తర్వాత తమ కార్యాచరణ ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నూనె లింగయ్య, ఎస్‌కె అఫ్జల్, ఎస్‌కె ఖురా ్బన్‌అలీ, గూడా వాసుదేవమూర్తి, మల్లికంటి శంకర్, గుడిసేవా నాగేశ్వర్‌రావు, చీకుర్తి సుధాకర్, ఆనోతు వసూరాం, యాదండ్ల రాజయ్య, చిల్కమర్రి రాజేందర్, కర్రి శ్రీనివాస్, సయ్యద్ హుస్సె న్, ఆళ్ళ రాణి, ఎండీ కైసర్, లోడె క్రిష్ణ, మార్పుల వెంకట్‌రెడ్డి, నాగపురి రాజేంద్రప్రసాద్, మేడిద సతీష్, కొమురగిరి కేశవరావు, సంకటి కిరీటం, కోరం సతీష్, సింగరబోయిన నర్స య్య, ఎస్‌డీ అహ్మద్, లోడంగి లింగయ్య, పాషికంటి యాదగిరి, ఎం.రాజేష్, ఎస్‌కె. పాషా, మేడి బంగారయ్య, కిర్రి శ్యామ్‌బాబు, గుండు సరోజన, చినపెల్లి వెంకన్న పాల్గొన్నారు.






# సమస్యల పరిష్కారం దిశగా గందె కల్పన నవీన్

## గడపగడపకు మీ కార్పొరేటర్ కార్యక్రమానికి శ్రీకారం

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశాల మేరకు 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ డివిజన్ సమస్యలే ప్రాథమికంగా వాటి పరిష్కారమే ధ్యేయంగా ఒక సరికొత్త కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో కార్పొరేటర్ డివిజన్లోని ప్రతి కాలనీలలో గడపగడపను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ చిన్న సమస్యలు అయితే అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించడం అలాగే ఇతర సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు కూడా అతి తక్కువ సమయంలో పరిష్కరించే విధంగా నూతన ఒరవడితో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఆమె తెలిపారు. ముఖ్యంగా ప్రతి పేదవాడి ఇంటికి రేషన్‌కార్డు, ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ఆధార్‌కార్డు, ఓటర్‌ఐడి పింఛన్లు, మంచినీటి సరఫరా, స్ట్రీట్ లైట్లు, ఇలా అనేక సమస్యలను స్వయంగా కార్పొరేటర్ అడిగి తెలుసుకోవడమే కాకుండా సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. మొదటి ఆదివారం గడుపగడుపకు కార్పొరేటర్ కార్యక్రమంలో ప్రధానంగా ప్రజలందరు బొంది వాగు సమస్య గురించి తెలుపడం జరిగిందని చిన్న వాన పడితే బొంది వాగు నీరు మొత్తం సాయి నగర్ కాలనీ బృందావన్ కాలనీ, ఎస్టీఆర్ కాలనీ సంతోషిమాత కాలనీలకు, ముంచెత్తి నీరు నిలుస్తున్నాయని దాదాపు స్థానికులు వారం రోజులు బయట తల దాచుకునే పరిస్థితి వస్తుంది. ఇంకా ఎన్ని సంవత్సరాలు ఈ సమస్యపై మీ ద్వారా నగర మేయర్, కమీషనర్, మున్సిపాలిటి అధికారులకు స్థానిక ఎమ్మెల్యేలకు ప్రజాప్రతినిధులకు నమస్కరించి సమస్యలను పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ రాష్ట్ర సమితి 28వ డివిజన్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, మర్రి రవీందర్, బోయిన రవి, శంకర్, సింగ్, కూకడపు దయాసాగర్, నరసింహారెడ్డి,



సిద్ధిరాములు, వల్లబోజు శ్రీనాథ్, శ్రీపతి, శ్రీహరి, మల్లెబోయిన సత్యనారాయణ, ఎం.సంతోష్, కనకాచారి నిమితి ప్రభాకర్, ప్రశాంత్, మహిళా కార్యకర్తలు బయ్య రమ్య, వరకోటి శిల్ప, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఈ గడపగడపకు కార్పొరేటర్ అనే కార్యక్రమాన్ని స్వాగతించారు. ఈ కార్యక్రమం ప్రతి శనివారం ఆదివారం ఏడు గంటల నుంచి 11 గంటల వరకు ఉంటుందని గందకల్పన నవీన్ డివిజన్ కార్పొరేటర్ తెలిపారు.

# దేశానికే ఆదర్శం రాష్ట్ర సంక్షేమ పథకాలు

## -శాసన మండలి ఉప సభాపతి బండా ప్రకాశ్

నడికూడ,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శమని శాసన మండలి ఉప సభాపతి బండా ప్రకాశ్,పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో వారివురు పర్యటించారు.గ్రామంలో 60 లక్షలతో సీసీ రోడ్లు,20 లక్షలతో మహిళా భవన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గ్రామంలో నూతనంగా నిర్మించిన మత్య సహకార భవనాన్ని ప్రారంబించారు.గ్రామంలో వాగు నుండి సభా స్థలి వరకు బైక్ ర్యాలి నిర్వహించారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.కంఠాత్మకూర్ గ్రామానికి 2 కోట్లకు పైగా నిదులతో అభివృద్ధి జరిగినట్లు తెలిపారు.కంఠాత్మకూర్ వాగు బ్రిడ్జి నిర్మాణంకు 7 కోట్లు మంజూరయినట్లు తెలిపారు.అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు.

శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్ మాట్లాడుతూ రూ.1 కోటితో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.వేల కోట్ల రూపాలయలు వెచ్చించి రాష్ట్రాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు.అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి 50 శాతం రిజర్వేషన్ కల్పించిన



ఘనత సీఎం కేసీఆర్‌దన్నారు.అనేక సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలకు ఆసరాగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు.కేసీఆర్ సేవలు దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు అందుకే కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో దూసుకుపోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిదులు,వివిద శాఖల అధికారులు,మార్కెట్,సొసైటి,రైతుబందు చైర్మన్‌లు,కమిటి సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి యాత్రను విజయవంతం చేయాలి

## -యాత్ర కమిటి నడికూడ మండల చైర్మన్ చాడా కొమురారెడ్డి



నడికూడ,ప్రభాతవార్త:

నేడు జరగబోయే టీపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యాత్ర కమిటి నడికూడ మండల చైర్మన్ చాడ కొమురారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిదిలోని గ్రామాల కార్యకర్తలు హాజరుకావాలన్నారు. మండలంలోని కంఠాత్మకూర్, రామ క్రిష్టాపూర్, నడికూడ గ్రామాలలో జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం సమయంలో పులిగిల్ల నుండి పాదయాత్ర ప్రారంభించి రాయపర్తి మీదుగా నర్సక్కపల్లి క్రాస్ నుండి పరకాల బస్‌డిపో వరకు పాదయాత్ర చేసి పరకాలలో కార్నర్ మీటింగ్ ఉంటుందన్నారు.గ్రామాల ప్రజలు పాదయాత్రలో పాల్గొనాలని తెలిపారు.ఈ యాత్రలో భాగంగా రేవంత్‌రెడ్డి మండలంలోని పలు సమస్యలపై మాట్లాడనున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పాలనా వైఫల్యాల మీద రేవంత్‌రెడ్డి మాట్లాడడం జరుగుతుంది కాబటి ప్రతి ఒక్కరు ఈ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త యాత్ర విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొండేటి కొమురారెడ్డి,పరకాల కోఆర్డినేటర్ బొమ్మనపల్లి అశోక్,నడికూడ మండల అధ్యక్షుడుదేవేందర్ గౌడ్,రాయపర్తి ఎంపిటిసి బర్ల సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి,మండల ప్రధానకార్యదర్శి మలహాల రావు, మండల వర్కింగ్ ప్రసిడెంట్ వనపర్తి నవీన్,గ్రామ కమిటి అధ్యక్షుడు తాళ్ళ నవీన్, గీసుగొండ మండల వర్కింగ్ ప్రసిడెంట్ నాగరపు స్వామి,కుసుంభ రాజయ్య,సీనియర్ నాయకులు అంజిరెడ్డి, పాల్గొన్నారు.

# అభివృద్ధితో పోటీపడుతున్న తూర్పు నియోజకవర్గం

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నన్నపునేని



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా కార్యకర్తలు, ప్రజలే కొండంత అండగా చేసుకొని అభివృద్ధి పరుగులు పెట్టిస్తూ ప్రత్యర్థులకు తన చిరునవ్వుతో ఇతర పార్టీలకు వణుకు పుట్టిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులతో సమాధానం చెబుతున్న తూర్పు నియోజకవర్గ అభివృద్ధి ప్రధానత ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదివారం స్వయంగా పలు డివిజన్లను పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యే నరేందర్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని ప్రగతీ శీల్ మార్వడీ వారి స్మశానవాటికను పరిశీలించి పనులను అతి త్వరలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే గోవిందరాజులగుట్ట పరిసరా ప్రాంతంలో జరుగుతున్న జరగవలసిన అభివృద్ధి పనులకై పరిసర ప్రాంతాన్ని సందర్శించి స్థానిక నాయకులతో చర్చించడం జరిగిందని అనంతరం 26వ డివిజన్ గిర్మాజీపేటలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు, కాలనీలోని సమస్యలను ఇంటి ఇంటికి తిరిగి అడిగి తెలుసుకుంటూ స్థానిక సమస్యలకు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి నేనున్నాని స్థానికులకు తెలుపుతూ ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాపటి కవిత రాజు, యావ్, బాలిన సురేష్, చింతాకుల అనిల్, ముష్కమల్ల అరుణ సుధాకర్, రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్, టీ.రమేష్‌బాబు, ఎలకంటి సతీష్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐలోని మల్లన్న సన్నిధికి పోటెత్తిన భక్తజనం

ఐనవోలు,ఫిబ్రవరి26,ప్రభాతవార్త

చారిత్రక శైవక్షేత్రం ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం భక్తులు పోటెత్తారు.వివిధ ప్రాంతాల నుండి భక్తులు శనివారం సాయంత్రం ఆలయానికి చేరుకొనివిడిది చేశారు.సెలవు దినం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు.నిష్ఠతో వచ్చిన పలువురు మహిళలు దేవతను భూని కథలు చెప్పారు.ఒంటినిండా పసుపు పారాణి అద్దుకొని తన మ్రయంతో మల్లన్న ముందు ప్రణమిల్లారు.శివసత్తులు త్రిశూలం పట్టుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తూ స్వామివారిని కొలిచారు.పట్నాలు వేసి బోనం వండి స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు.ఆలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు భక్తులకు మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# రావెళ్ల రామారావును సత్కరించిన తెలంగాణ హైకోర్టు చీఫ్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

విధి నిర్వాహణలో బాధ్యతగా, తన మదురమైన పాటలతో ప్రజలను ఉత్తేజపరుస్తూ సమాజానికి తనవంతు బాధ్యతగా సేవలందిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ రావెళ్లరామారావు ఆదివారం నల్లగొండ జిల్లా దేవరకొండలోని నేరేడు గుమ్మి ప్రాంతం పరిధిలోని పెద్దమునుగల్ గ్రామంలో ఏర్పాటు చేసిన లీగల్ అవేర్నెస్ క్యాంపులో బాల్యవివాహాల నిర్మూలన, మహిళల అక్రమ రవాణాపై చైతన్య గీతాలు రాసిన వరంగల్ ట్రాఫిక్ ఎస్ఐ రావెళ్ల రామారావకు షీల్డ్‌ను బహూకరించి శాలువా కప్పి సత్కరించికన తెలంగాణ హైకోర్టు చీఫ్ జడ్జి నవీన్‌రావు. నల్లగొండ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ నల్లగొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆస్తులను కార్పోరేటర్లకు ధారదత్తం

-సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్

జఫర్‌గడ్, ఫిబ్రవరి 26(ప్రభాతవార్త) : బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కారుచౌకగా ప్రభుత్వ ఆస్తులను ధారాదత్తం చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఆర్యవైశ్య కళ్యాణమండపంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో 50కుటుంబాలు ఆపార్టీలో చేరాయి. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ సంపద, జనాభాకు చెందిన సంపద మొత్తం కార్పోరేట్ శక్తుల చేతుల్లో ఉందన్నారు. ఫలితంగా దేశంలో నానాటికి పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ కమిటీ సిఫార్సులను అమలుచేసి వ్యవసాయానికి రెండు దండగా ఇవ్వవలసింది పోయి వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే ఒడుకు కుట్ర చేసిందని తెలియచేశారు. మోడీ నుంచి దేశాన్ని కాపాడుకునేందుకు కార్మికులు, కర్షకులు కలిసి రావాలని పిలువునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, కార్యవర్గ సభ్యులు రాపర్తి రాజు, మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య, జిల్లానాయకులు ఎండి. షబానా, మండల నాయకులు గుండెబోయిన రాజు, కాట సుధాకర్, సమ్మయ్య పాల్గొన్నారు.



# పాఠశాల ప్రహరీ పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

- ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు

రఘునాథపల్లి, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త) : రఘునాథపల్లి మండలకేంద్రంలోని జాతీయ రహదారి గ్రామపంచాయతీ దారిలో గల మండల ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ పక్కన నూతనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీంతో పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున స్కూల్ పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. పాఠశాలలో 120మంది విద్యార్థులు ఉన్నారని, పాఠశాల ప్రహరీ పక్కనే ఈనెల 21న ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయటకు పిల్లర్‌ను గోడకు ఆనుకుని నిర్మాణం చేశారని తెలిపారు. దీనివల్ల విద్యుత్ సరఫరా అయ్యే సమయంలో పిల్లలకు ఆడుకునే సమయంలో ప్రమాదాలు జరుగుతాయని, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటును నిలిపివేయాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# పేదింటి ఆడపడుచుపెళ్లికి పుస్తె,మట్టెలు అందించిన గుడివంశీధర్‌రెడ్డి



జనగామ టౌన్, ఫిబ్రవరి 26(ప్రభాతవార్త) : రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామానికిచెందిన సింగి రెడ్డి ఎల్లమ్మ-మల్లారెడ్డి దంపతుల కుమార్తె స్వరూప-రాజిరెడ్డితో మార్చి ఒకటిన వివాహం ఉండగా ఆదివారం బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర యువనేత, లింగాలఘణపురం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఔదార్యం చాటి పుస్తె, మట్టెలు పెళ్లికుమార్తె స్వరూపకు అందచేశారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ నాయకులు బొల్లంపల్లి నాగేందర్, నేలపోగుల సర్పంచ్ దూసరి గణపతి, ఎంపీటీసీ తీగల సిద్దు, నాయకులు బోయినిరాజు, కాటంకుమార్, తీగల శ్రీనివాస్, బొల్లంపల్లి మహేందర్, ఋషిగెవల ఆంజనేయులు, కొత్తకొండ గంగాధర్, వడిగం ఆంజనేయులు, మబ్బు కరుణాకర్, గట్టగల్ల శ్రీహరి, గాదెపాక విష్ణు పాల్గొన్నారు.

## నేడు జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

-సాగునీటి సాధన కమిటీ కన్వీనర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి



చిల్పూర్, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త) : నేడు (సోమవారం)జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేయాలని చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన సాగునీటి సాధన కమిటీ కన్వీనర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి కోరారు. మండలంలోని మూడు గ్రామాలలోని శ్రీపతిపల్లి, లింగంపల్లి, కొండాపూర్ నుంచి అధికసంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూ.130కోట్లతో మంజూరైన పైపులైన్ పనులను కేటీఆర్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. మండలం నుంచి దాదాపు 50వేల నుంచి 70వేల వరకు ప్రజలు వస్తారని పేర్కొన్నారు. ప్రవతి ఇంటినుంచి ప్రతీ ఒక్కరు రావాలని పండుగ వాతావరణంలా ఉండాలని అన్నారు.

## వెల్ది గ్రామ తొలిసర్పంచ్ మృతి తీరని లోటు



రఘునాథపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామ మొదటి సర్పంచ్ పొట్లపల్లి జగన్నాథరావు మృతి గ్రామానికి తీరని లోటు అని గ్రామసర్పంచ్ కొయ్యడ మల్లేశ్ అన్నారు. జగన్నాథరావు ఆదివారం గుండెపోటుతో మృతిచెందగా సర్పంచ్ మల్లేశ్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసినివాళులర్పించారు. స్వాతంత్ర సమరయోధుడు పొట్లపల్లి జగన్నాథరావు 1956లో వెల్ది గ్రామ తొలి సర్పంచ్‌గా ఎన్నికై వరుసగా మూడువర్యాయాలు ఏకగ్రీవంగా సర్పంచ్ బాధ్యతలు చేపట్టి గ్రామప్రజలకు సేవ చేసిన వారి సేవలను కొనియాడారు.

జనగామ వార్త



## ప్రతిపక్షాలు మతిభ్రమించి మాట్లాడుతున్నాయి

-రాష్ట్ర రైతురుణవిమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు



రఘునాథపల్లి, ఫిబ్రవరి 26(ప్రభాతవార్త) : సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేని బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నా రని రాష్ట్ర రైతురుణ విమోచన కమిషన్ చైరనమన్ నాగూర్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీడుబారిన తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తూ ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేలా లక్ష్యంతో అటు కాళేశ్వరం, ఇటు దేవాదుల ప్రాజెక్టులను పూర్తిచేసి నీటిని అందిస్తున్న మహానుభావులు కేసీఆర్ అని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందుతుందని, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుపోగా చొరవ తీసుకుని వెంటనే నిధులు మంజూరు చేశారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు రుణపడి ఉంటారని అన్నారు. నేడు వేలేరు మండలంలో జరిగే కేటీఆర్ భారీ బహిరంగసభకు మండలం నుంచి మూడువేల మందితో సభకు తరలిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పార్టీశ్రేణులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్, జిల్లాజడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు బొల్లం మణికంఠ, జిల్లారైతుసమితి సభ్యుడు మారజోడు రాంబాబు, మడ్లపల్లి సునీత, ముసిపట్ల విజయ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రీతిని ర్యాగింగ్‌చేసిన సైఫ్‌ను ఉరితీయాలి

పాలకుర్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :



ధరావత్ ప్రీతిని ర్యాగింగ్‌చేసిన సైఫ్‌ను ఉరితీయాలని మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపక సత్యనారాయణ మాట్లాడుతూ ర్యాగింగ్ పేద వర్గాలకు చెందిన బిడ్డలకు శాపంగా మారిన సమస్య అని, దీనికి ప్రధాన కారణం కాలేజీ యాజమాన్యాల లోపం అని, ఇందులో భాగంగా కెఎంసీలో చదువుకుంటున్నటువంటి ధరావత్‌ప్రీతి ఎంతటి క్షోభ అనుభవిస్తే తన ప్రాణాలు తీసుకోవడానికి యత్నించిందన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం దీనిపై ఒక సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి శిక్షించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సురేష్‌నాయక్, భాస్కర్‌నాయక్, శ్రీనివాస్,రవి, రాము, హేన్, సిద్దు, హరిచందర్, అనిల్‌కుమార్, తిరుపతి, హతీరాం పాల్గొన్నారు.

## బహిరంగసభను విజయవంతం చేయాలి

జఫర్‌గడ్, ఫిబ్రవరి 26(ప్రభాతవార్త) : కేటీఆర్ బహిరంగసభను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కూనూరు గ్రామంలో మండలపార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్‌రెడ్డి నివాసంలో పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ గ్రామం నుంచి 50మందికి తగ్గకుండా సభకు తీసుకరావాలని పార్టీ నాయకులకు సూచించారు. సభను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కోడారి కనకయ్య, సర్పంచ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంతల రాజ్‌కుమార్, పార్టీ శ్రేణులు ధనుంజయ్, సంపత్, పాల్గొన్నారు.




## రావులపల్లి వాసులకే క్వారీలో ఉపాధి చూపాలి

**-ఆందోళన నిర్వహించిన ఆదివాసీలు**

మల్హార్‌రావు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండలంలోని రావులపల్లి ఇసుక క్వారీలో తమకు కట్టు పరద, లారీలలో ఇసుక నేర్చే తదితర పనుల్లో తమకు ఉపాధి కల్పించాలని ఆదివారం మల్లారం గ్రామ పరిధిలోని రావులపల్లిలో ప్రధాన రహదారిపై ఆదివాసీ గిరిజనులు 50మంది ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. మల్లారం గ్రామంలో రెండు ఇసుక క్వారీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఒకటి మల్లారం, మరొకటి రావులపల్లి గ్రామస్థులకు ఇచ్చి క్వారీ నిర్వాహకులు ఉపాధి కల్పించాలని కోరారు. కాగా మల్లారం గ్రామస్థులు తమకు సహకరించకుండా తాము అమాయక గిరిజనులమని చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు క్వారీల్లో ఒక క్వారీని తమకు కేటాయించి కూలీ పనుల పైనే ఆదరపడి జీవనం సాగిస్తున్న తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇసుక క్వారీలు నిర్వహించడంతో రాత్రి,పగలు లారీల చప్పుడు, దుమ్ము, దూళితో తాము ఇబ్బందులకు గురవుతున్నట్లుగా వాపోయారు. ఇప్పటికైనా తమ ఐరికి వేరుగా ఒక క్వారీ కేటాయించి ఉపాధి చూపాలని విజ్ఞప్తి చేశారు.

## మృతుల కుటుంబాలకు సిఎన్నారన పరామర్శ



మల్హార్‌రావు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల, వల్లెంకుంట గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలువురు మృతుల కుటుంఆబలను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కాటారం ప్యాక్స్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. వల్లెంకుంట గ్రామంలో ఇటీవల మరణించిన బంటు గట్టు మల్లయ్య, హరిక, అడ్డూరి శేఖర్, తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు దుర్గమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి దశదిన కర్మ కార్యక్రమాలకు హజరైన చల్ల నారాయణ రెడ్డి మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈపరామర్శలో వారివెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

కాటారం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

కాటారం మండలంలోని గంగారం గ్రామంలో తోటపల్లి ప్రవీణ్ రెడ్డి జ్ఞాపకార్థంగా వారి తండ్రి తోటపల్లి సత్తిరెడ్డి, సోదరుడు తోటపల్లి ప్రశాంత్ గంగారం గ్రామ కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా క్రీడాకారులు అందరి తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బండి సంజయ్‌ని విమర్శించే నైతిక హక్కు చల్ల నారాయణ రెడ్డికి లేదు

**-బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి**

**-కాటారం ప్రధాన కూడలిలో రాస్తారోకో**

**-టిఆర్ఎస్ నాయకులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**

కాటారం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని విమర్శించే నైతిక హక్కు చల్ల నారాయణ రెడ్డికి లేదని బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుని దిష్టిబొమ్మను దహనం చేసి అనుచిత వ్యాఖ్యలు మాట్లాడడం పట్ల వారు తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పార్టీలు మారి ప్రగల్భాలు మాట్లాడుడు సరికాదని, ఎవరి స్థాయి ఏంటో ఒకసారి ఆలోచించుకోని మాట్లాడాలన్నారు. కేసిఆర్, కేటిఆర్, కవిత దృష్టిలో పడాలనే అత్యుత్సాహంతో స్థానిక నాయకులను విస్మరించి కేవలం అణుచరగణంతో సమావేశం నిర్వహించి కల్లబొల్లి మాటలు మాట్లాడడం సరికాదని హితవు పలికారు. బండి సంజయ్ న్యాయం కోసం, ధర్మం కోసం జైలుకు పోయిన వ్యక్తని అన్నారు. ఒక వ్యక్తిని విమర్శించే ముందు తమ తాకత్తు ఏందో పునరాలోచించుకోవాలని అన్నారు. బండి సంజయ్‌పై చల్ల నారాయణ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. సంపాదనే ధ్యేయంగా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతూ ఏదో కావాలనే దూర దృష్టి, అత్యాశతో ముందుకు పోతున్నారని, వారికి నియోజకవర్గ ప్రజలు ఎలాంటి గుణపాఠం చెప్పనున్నారో అందరి మదిలో ఉందన్నారు. ఐదు మండలాల్లో ప్రజా చైతన్య యాత్ర పేరుతో బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఎలాంటి భద్రత లేకుండా తిరిగి అందరి మన్ననలు పొందారని అన్నారు. దాన్ని జీర్ణించుకోలేక వారి అధిష్టానం మదిలో గుర్తింపు పొందాలనే అక్కసుతో స్థాయిని మించి మాట్లాడడం నారాయణ రెడ్డికి తగదన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్, జిల్లా ఓబిసీ మోర్చా ఉపాధ్యక్షులు గోనె రాజిరెడ్డి, ఉడుముల వెంకట్‌రెడ్డి, బొంతల రవీందర్, బిజేవైఎం మండల అధ్యక్షుడు ముద్రకోళ్ల సుధాకర్, వేముల లింగయ్య, దండు సమ్మయ్య, మెరుగు రాజయ్య, జాడీ లక్ష్మణ్, మంత్రి సునీల్, పసుల శివ, పూర్ణచందర్, బొల్లం కిషన్, మంతెన రాజేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింకు రోడ్డు అడ్డుకట్టను తొలగించిన ఎంపిపి

**-ప్రజలు ఇబ్బందులు పడుతన్న పట్టదా..?**

మల్హార్‌రావు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి ఇరు జిల్లాల వంతెన తాడిచర్ల-ఖమ్మంపల్లి వంతెనకు అనుసంధానంగా ఉన్న లింకు రోడ్డు రహదారిని తాడిచర్ల ఉపరితల బొగ్గు పనులు వెలికితీస్తున్న ఏఎమ్మార్ సంస్థ అధికారులు గతంలో తొలగించగా ఏఎమ్మార్ సంస్థ అధికారులు గతంలో తొలగించిన వంతెనకు అనుసంధానంగా కరకట్ట నిర్మాణంపై నుంచి రహదారి నిర్మాణం చేయాల్సి ఉంది కానీ నిర్మాణానికి ఆరనఅండ్‌బి జెన్‌కో అధికారుల సమన్వయ లోపంతో తీవ్ర జాప్యం వల్ల ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు మండల ప్రజలు ఎంపిపి మల్హార్‌రావుకు ఫిర్యాదు చేయగా శనివారం ఎంపిపి స్వయంగా ట్రాక్టర్‌తో అనుసంధాన రోడ్డుకు అడ్డుకట్ట వేసిన మట్టిని తొలగించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..ఆర్అండ్‌బి అధికారులకు జెన్‌కో అధికారులకు ప్రజల రవాణా అంటే లెక్కలేదా అని ప్రశ్నించారు. గతంలో జిల్లా కలెక్టర్ అనుసంధాన రోడ్డు సందర్శించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించి సంవత్సరం గడుస్తున్నా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తాత్కలికంగా ఏర్పాటు చేసిన రహదారి నుంచి ప్రయాణికులు వెళుతూ అనేక ప్రమాదాలకు గురౌతు న్నారని, అందుకే అనుసంధాన రోడ్డు అడ్డుకట్ట తొలగించినట్లు ఎంపిపి తెలిపారు. మట్టికట్ట తొలగించడంతో మండల ప్రజలు ఎంపిపికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిపి వెంట తాడిచర్ల వార్డు సభ్యులు బండి స్వామి, కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి రాజు గౌడ్, రావుల ఆంజనేయులు, అర్ని ఉదయ్, గ్రామస్థులు రామిడి గట్టయ్య, శ్రీనివాస్, తీన్మార్ టీం సభ్యులు అర్ని రాజబాపు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాంబుల గడ్డ శివారులో కార్లు ఢీకొన్న ఘటన

**-ఒకరి పరిస్థితి విషమం**

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

భూపాలపల్లి మండలంలోని బాంబుల గడ్డ సమీపంలో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒకేసారి మూడు కార్లు ఢీకొనగా 12మంది ప్రయాణీకుల్లో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీకి చెందిన బండి తిరుపతి అనే వ్యక్తి తన విస్టా కారులో భూపాలపల్లి నుండి కాటారం వైపు వెళ్తున్నాడు. ఈక్రమంలో భూపాలపల్లి శివారులోని బాంబులగడ్డ సమీపంలో ఎదురుగా వస్తున్న ప్యార్చునర్ వాహనాన్ని ఢీకొట్టాడు. సంఘటనలో ప్యార్చునర్ వాహనం ఫల్టీకొట్టి వెనుకాల వచ్చిన మరో ఎర్టిగా వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో విస్టా వాహనం రోడ్డు కింది చెట్ల పొదల్లో పడింది. గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించగా తీవ్ర గాయాలపాలైన ఎండి అఫ్‌జల్‌ను చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఒక్కసారిగా వేగంగా వాహనాలు ఢీకొనడంతో విస్టా, ఎర్టీగా వాహనాలు ఏయిర్ బ్యాగ్‌లు ఓపెన్ అయ్యాయి. పార్చ్యునర్ వాహనానికి ఎయిర్ బ్యాగ్ ఓపెన్ కాకపోవడం మూలంగా డ్రైవర్‌కు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న వెంటనే భూపాలపల్లి ఎస్ఐ రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద పరిస్థితిని పరిశీలించారు. కాగా అతి వేగం మూలంగానే ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. మొత్తంగా సినీమా తరహాలో ఈప్రమాదం చోటు చేసుకున్నప్పటికీ పెను ప్రమాదం తప్పి ప్రస్తుతానికీ ప్రాణహానీ తప్పినట్లయ్యింది.



# టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సింగరేణి అభివృద్ధి



భూపాలపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసిఆర్ ప్రభుత్వం వలన సింగరేణి సంస్థ గణనీయంగా అభివృద్ధి సాధించిందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి ఏరియా నాయకులు ఏబూసి ఆగయ్య, బడితెల సమ్మయ్య అన్నారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలోని ఏ బొగ్గు పరిశ్రమలో లేని విధంగా సీఎం కేసిఆర్ సర్కార్ సింగరేణి కార్మికులకు అనేక సదూపాయాలు, సౌకర్యాలు కల్పించటం జరిగిందని, అంతే కాకుండా సింగరేణి సంస్థ 23 శాతం అభివృద్ధి రేటు సాధించిందని అన్నారు. బీజేపీ ఎంఎల్ఏ ఈటెల రాజేందర్ నిజాలు తెలియకుండా అబద్దాలు మాట్లాడటం పట్ల తీవ్రంగా ఖండించారు. 1997లో రద్దయిన డిపెండెంట్ ఎంప్లాయిమెంట్‌ను టిఆర్ఎస్ ప్రభుత్వం మెడికల్ ఇన్‌వాలీడేషన్ ద్వారా 2018 నుండి అమలు చేసి 10 వేలకు పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించటం జరిగిందని అన్నారు. అంతే కాకుండా మరో 8 వేల మందికి నేరుగా కొత్త ఉద్యోగాలను ఇచ్చిన ఘనత టిఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. ఉచిత విద్యుత్, ఏసీ సదూపాయం, మెరుగైన వైద్య సౌకర్యం వంటి అనేక పథకాలను అమలు చేయటం జరిగిందని, కోలిండియాలో లేని అనేక సదూపాయాలను కల్పించిందని గుర్తు చేశారు. కార్మికుల సంక్షేమం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పనిచేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రత్నం సమ్మిరెడ్డి, చల్ల జక్కిరెడ్డి, సదానందం, గౌరిపతిశర్మ, జగత్‌రావు, సజ్జనపు స్వామి, గొడిపే చక్రపాణి పాల్గొన్నారు.

# కార్పోరేట్‌లో డబ్ల్యూపీఎస్ జీఏ వార్షికోత్సవం




కొత్తగూడెం, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో డబ్ల్యూపీఎస్ ఆధ్వర్యంలో వార్షికోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. అతిథులుగా జీఎం పర్సనల్ కే.బసవయ్య, జీఎం కుమార్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ... సింగరేని క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చి క్రీడల్లో కూడా అత్యున్నత స్థాయికి ఎదిగే విధంగా కార్యక్రమాలు చేపడుతుందని, అందుకు సహాయ సహకారాలు అందిస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. జీఎం కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... ఆటలు వినోదం, ఆనందం అందిస్తుందని, ఆటలను ఆడుతున్నప్పుడు చింతలు, ఆందోళనలు మర్చిపోయి మనసుని మళ్లించేందుకు సహాయపడతాయని అన్నారు. జీఎం బసవయ్య మాట్లాడుతూ... కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్మికులలో టీమ్ స్పిరిట్ పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ టీమ్ స్పిరిట్‌తో ఉత్పత్తి, రక్షణలో కూడా మెరుగుదల ఉందని అన్నారు. సింగరేణిలో అధిక సంఖ్యలో యువ రక్తం ఉందని, క్రీడలపై ఆసక్తి చూపించే విధంగా కార్మికులు క్రీడలు ఆడేలా వెటరన్ క్రీడాకారులు, కో ఆర్డినేటర్లు ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు అందించారు. డీజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, సోమిరెడినడ, గట్టు స్వామి, సుందర్‌రాజు, ఎంసీ పాస్‌నెట్, మునీలా, కేఆర్ఎల్ రెడినడ, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మద్యాహ్న భోజన సౌకర్యం ప్రారంభం

**- లాంఛనంగా ప్రారంభించిన గడల శ్రీనివాసరావు**



కొత్తగూడెం, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:

కొత్తగూడెం పట్టణంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం గ్రంథాలయంలో డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రూప్ అభ్యర్థుల కోసం మాక్ టెస్టు నిర్వహజంచారు. గ్రంథాలయ సంస్థ ప్రతినిధులు అధికారుల పర్యవేక్షణలో జరిగిన వంద ప్రశ్నల పరీక్షలో దాదాపు 200 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ




కార్యక్రమంలో గడల శ్రీనివాస రావు మాట్లాడుతూ... ఉచిత విద్య వైద్యం, ఉపాధజ ఉజ్వల భవిష్యత్తు కోసం అనే నినాదంతో ఏర్పాటు చేసిన జీఎస్ఆర్ ట్రస్టు గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిందని, ఇందులో భాగంగానే విద్య సేవలో గ్రూప్ అభ్యర్థుల కోసం ఉచిత స్టడీ మెటీరియల్‌తో పాటు మాక్ టెస్టు నిర్వహణ, జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో గ్రూప్ అభ్యర్థుల కోసం ఉచిత మద్యాహ్న భోజనాన్ని ఏర్పారటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.




## టిప్పర్ లారీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



భూపాలపల్లి టిప్పర్ అసోసియేషన్ నూతన కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అసోసియేషన్ అద్యక్షులుగా పుట్ట రవీందర్, ప్రధాన కార్యదర్శిగా సబ్బాని వెంకటేశ్వర్లు, ఉపాద్యక్షుడుగా వడ్లకొండ మదునయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పుట్ట రవీందర్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులు నాపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. టిప్పర్ యజమానులకు తనవంతు సహకారం అందజేస్తామని ప్రకటించారు.

## సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త




సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. పట్టణంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో నిర్వహించిన సమావేశంకు ఏఐటియుసి నాయకులు మోటపలుకుల రమేష్, క్యాతరాజు సతీష్ హాజరై మాట్లాడారు. అనంతరం జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అద్యక్షులుగా గంగసారపు శ్రీనివాస్, అద్యక్షులుగా సెగ్గెం రాజేష్, కార్యదర్శి కుడుదుల వెంకటేష్, సహాయ కార్యదర్శిగా సాదా భార్గవ్, కే శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రమేష్, వెంకటలక్ష్మి, కోశాధికారిగా ప్రేమ్ సాగర్, మెంబర్‌లుగా రవి, శారద, మల్లేష్, రవికుమార్, భాస్కర్, దేవేందర్‌లు ఎన్నికయ్యారు.

## సైఫ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మెడికో విధ్యార్థి ధరావత్ ప్రీతిని ర్యాగింగ్ చేసి మానసికంగా హింసించి ఆత్మహత్యంకు చేసుకోవటానికి కారకులైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుగులోత్ సంతోష్‌నాయక్ విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సమస్యను గిరిజన లంబాడ సామాజిక వర్గానికి సంబందించినదిగా చూడరాదని, ఉన్నత చదువులు చదివే ఆడపిల్ల సమస్యగా చూడాలని కోరారు. ఈ సంఘటన విషయంలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు, ఉద్యోగులు ప్రతి ఒక్కరు మానవీయ దృక్పదంతో స్పందించాలన్నారు. చికిత్స పొందుతున్న డాక్టర్ ప్రీతి త్వరగా కోలుకోవాలని, ప్రభుత్వం మెరుగైన చికిత్సను అందజేయాలని కోరారు.



# కాంగ్రెస్‌ను గెలిపిద్దాం.. సోనియమ్మ రుణం తీర్చుకుందాం

**-జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి**



*మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:*

సకల జనులు పోరాడి సాదించుకున్న స్వరాష్ట్రంలో కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కుటుంబ పాలన కొనసాగుతుందని వచ్చే ఎన్నికల్లో రాష్ట్రాన్ని ప్రసాదించిన కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియమ్మ రుణం తీర్చుకుందామని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పర్వతగిరి, సోమ్లతండా ప్రాంతాలల్లో హాథ్ సే హాథ్ యాత్రలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పర్వతగిరి గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు బ్యాంకుల్లో 2లక్షల రుణమాఫి, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, రూ.500లకే గ్యాస్ కనెక్షన్, ఉపాధిహామి కూలీలకు సంవత్సరానికి రూ.15వేలు, కౌలురైతులకు తోడ్పాటు అందించడం ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అందుకే రానున్న ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ పాలనకు బుద్ధిచెప్పి కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమ, డాక్టర్ భూక్య మురలీనాయక్, మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, సర్పంచ్ బాలాజీ, ఎంపిటిసిలు రాంచందర్‌నాయక్, మహేందర్‌రెడ్డి,విజయలక్ష్మి,అశోక్, విజయ్, సురేష్, వెంకటాద్రి, రవి తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:*

1986-87 సంవత్సరంలో రాజేశ్వరపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుకుని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనంను పురస్కరించుకుని తాము చదువుకున్న పాఠశాలలో ఒక్కచోట చేరిన ఆనాటి పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. తమ చిన్ననాటి పాఠశాల మచ్చట్లను వారు గుర్తుచేసుకున్నారు. అప్పట్లో తమకు విద్యాభోదన చేసిన గురువులకు పూర్వ విద్యార్థులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అడపాల రామారావు, ఇస్లావత్ బాలాజీ, సత్యనారాయణరెడ్డి, త్రిలోక్, సత్యవతి, జ్యోతి, జగధీష్, గాంధీ, భద్రయ్య, వెంకటేశ్వరచారీ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటికి ఘన స్వాగతం పలికిన ప్రజలు



*తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ నివాసి ఖమ్మం నగరంలో స్దిరపడ్డ ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ నగేష్ నిర్వహించిన ఉప్పలమ్మ తల్లి పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాజరై దొడ్డ నగేష్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా పూజలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్బంగా నగేష్ కుటుంబలను ఆత్మీయంగా పలకరించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి వస్తున్నారన్న సామాచారం తెలుసుకున్న ఆయన అభిమానులు బీఆర్ఎస్ నాయకులు పెద్దసంఖ్యలో హాజరై ఆయనకు స్వాగతం పలికారు. ఆయన ఎంతో ఆత్మీయంగా అందరితో పలకరిస్తూ ప్రజలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటలన డైరెక్టర్ మండల రైతుబంధు కన్వీనర్ చావా శివరామకృష్ణ, కార్పొరేటర్ దొడ్డ నగేష్, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, తూల్లూరి బ్రహ్మయ్య, ఉప సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్, ఎంపీటీసీ గుగ్గల అంబేద్కర్ యాదవ సంఘం నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, దొడ్డ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లులేని పేదలకు ఇళ్లు ఇప్పించాలి



*మహబూబాబాద్,నెహ్రూసెంటర్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:*

ఇండ్లు లేని నిరుపేదలందరికి ప్రభుత్వం ఇండ్లు ఇవ్వాలని సిపిఐ నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్,నర్ర శ్రావణ్,వెలుగు శ్రావణ్‌లు కోరారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పాతబజార్‌లో సిపిఐ ఆధ్వర్యంలో పేదల ఇండ్ల స్థలాల కోసం జెండాలు పాతారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పోరంబోకు భూమిలో పేదలు వేసుకుంటున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, భద్రయ్య, హర్షవర్ధన్, మల్లిఖార్జున్, మల్లయ్య, అశోక్, ప్రవీణ్, వికాస్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థికసాయం

*కురవి,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:*



సమాజంలో ఉన్నతమైన చదువులు చదివి ఉద్యోగం రాక జర్నలిజంపై మమకారంతో మీడియాసంస్థల పనిచేస్తున్న మండలంలోని తాట్యతండాకు చెందిన తేజావత్ భీముడు అనే జర్నలిస్టు కుమారునికి అంతుచిక్కని వైరస్‌సోకి హైద్రాబాద్ మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తల్లిదండ్రులకు మోయలేని బారంగా మారింది. విషయం తెలుసుకున్న కురవి మండలం పిల్లిగుండు తండాకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు బానోత్ రమేష్ రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ.. బాబు త్వరగా కొలుకోని ఆయురారోగ్యాలతో ఇంటికి రావాలని కురవి వీరభద్రస్వామి దీవేనలు బాబుకు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు.

## 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో మీటింగ్



*బోనకల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :*

ఆళ్ళపాడు కేవీఎం జడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో మీటింగ్‌ను హైస్కూల్‌లో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించేందుకు తగిన బాధ్యత తీసుకొని సరైన ఆహార నియమాల పాటించి వారిని ప్రోత్సహించి కొరాకుల వెంకయ్య, జడ్పీ స్కూల్ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించా లని తల్లిదండ్రులను ఉపాధ్యాయులను సర్పంచ్ మర్రి తిరుపతిరనావు కోరారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఎరుకల సంఘాన్ని బలోపేతం చేయాలి



*మరిపెడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘాన్ని బలోపెతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పేరారం వీరస్వామి కోరారు. ఆదివారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సంఘం సమావేశం నిర్వహించి ఎరుకల సంఘం మండలకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షులుగా కట్ట రవీందర్, ప్రధానకార్యదర్శి అంగడి రమేష్, వర్కింగ్ ప్రసిడెంట్ కుంభం ఉపేందర్, ఉపాధ్యక్షులుగా తీరం సురేష్, కోశాధికారిగా శ్రీరాముల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా పి.వీరన్న, శ్రీరాం గణేష్, ఎస్.వెంకన్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ రాగం మల్లయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు కోట ఎల్లేష్, జిల్ల కోశాధికారి ఎల్లకొండ రవీందర్‌లు పాల్గొన్నారు.

## ఇఫ్టూ మహాసభలను జయప్రదం చేయాలి



*మహబూబాబాద్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:*

మార్చి 5న బయ్యారంలో జరిగే భారత కార్మిక సంఘాల సమాఖ్య మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.కె మదార్ అన్నారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్మికవర్గం ఎన్నో పోరాటాల ద్వారా సాదించిన 44కార్మిక చట్టాలను మోదీప్రభుత్వం ఒక్క కలం పొటుతో రద్దుచేసిందని దుయ్యబట్టారు. కార్మిక వ్యతిరేక విధానాలను తరిమికోట్టేందుకు కార్మికవర్గం ఐక్యతతో పోరాడాలని అన్నారు. ఈ సమావేశంలో సంఘం మహబూబాబాద్ ఏరియా ప్రధాన కార్యదర్శి పులిగిళ్ళ బాలమల్లు, నాయకులు ఏకాంబరం, కట్ల నాగరాజు, కొమ్ము సోమయ్య, బెజ్జంకి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



*కురవి,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:*

గత కొంతకాలంగా అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వైద్యఖర్చుల సహాయార్థం రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్ సహకారంతో మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు కురవి జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి,మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిత్యం పేదల గురించి ఆలోచించే ప్రభుత్వం అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరహరిగౌడ్, గుండ బోయిన సూరయ్య, వీరన్న,సర్పంచ్‌లు పద్మానెహ్రూనాయక్, బోడ శ్రీను, జంగిలి ప్రసాద్,బుజ్జిభద్రునాయక్, జీవన్‌నాయక్, ఉపసర్పంచ్ నరేష్, రాంమూర్తి, మల్లయ్య, ఉపేందర్, రాజు,లక్ష్మణ్,నాగేష్ పాల్గొన్నారు.

# అనాటి జ్ఞాపకాలు ఎప్పటికి మధురస్మృతులే

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నెల్లికుదురు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



అనాటి జ్ఞాపకాలు ఎప్పటికి మధుస్మృతు లేనని, ఎప్పటికి మరువలేనివి 1990..91వ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న అనాటి విద్యార్థులు ఈనాటి ప్రముఖులు అన్నారు. మండలంలోని మునిగలవీడులోని జడ్పిఎస్ఎస్ పాఠశాలలో గత 32 సంవత్స రాల క్రితం చదువుకుని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమం ఏర్పాటు చేసుకుని,ఎక్కడెక్కడో స్థిరపడిన నాటి బాల్య మిత్రుల అపూర్వ కలయికతో వేదికపై వారివారి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనాటి మరపురాని మధురమైన సంఘటనలు,చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకుని ఆద్యంతం ఉల్లాసంగా, సంతోషంగా గడిపారు. అనంతరం నాటి గురువులను ఘనంగా సన్మానించుకుని గురుపూజోత్సవంను నిర్వహించుకున్నారు. 32 సంవత్సరాల క్రితంపు పూర్వ విద్యార్థులు ఒకే చోటు కలుసుకోవడంతో వారివారి కుటుంబ సభ్యులతో హాజరై ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని సరదాగా గడిపారు. కార్యక్రమం అనంతరం సరదాగా అందరూ కలిసి సహపంక్తి భోజనాలు ఆరగించి, గ్రూఫ్ ఫోటోలు దిగి కొంగొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు భద్రారెడ్డి, వీరభద్రా చారీ, సుందరాచార్యులు, రామాను జాచార్యులు, దేశబోయిన వీరమల్లు, లక్ష్మయ్య, దక్షిణామూర్తితోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి

దంతాలపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని బాల వికాస సంస్థ మేనేజర్ లతాప్రేమ లతారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాల వికాస సామూహిక దినోత్సవాన్ని పురస్కరిం చుకొని సదస్సు నిర్వహించారు. అనంతరం ఆమె మాటా డుతూ.. బాలవికాస సంస్థ ద్వారా మహిళలు పొదుపును అలవర్చుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. గత 25సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని, నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలల్లో ప్రత్యేక చర్యలు బాలవికాస సంస్థ ద్వారా చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసమితి మండల కోఆర్డినేటర్ ఒల్లాద్రి మల్లారెడ్డి, ఎస్సై జగదీశ్వర్, బాలవికాస మండల కోఆర్డినేటర్ సుకన్య,శోభ, సరిత, ఆయా గ్రామాల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భావజాలంతో పనిచేస్తున్న సంఘం

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

సమాజంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహాత్మజ్యోతిరావుపూలే భారతరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ భావజాలాలతోనే పనిచే స్తుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా ప్రజాపరిషత్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలోని విశ్రాంతిభవన్‌లో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. దళిత,గిరిజన పిల్లలు ఎక్కువశాతం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతారని వారి యొ క్క సంక్షేమ అభివృద్ధి విద్యవ రంగా వారిని ముం దుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనం దరిపై ఉం దన్నారు. ఈ కార్య క్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చాగంటి ప్రభా కర్, అజయ్, నర్సయ్య, అంబే ద్కర్ యువ జన సంఘం నాయకులు ఉపేందర్, వెంకన్న, నాగన్న



పాల్గొన్నారు.

# అణిచివేతకు గురవుతున్న భట్రాజులు

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాలల్లో భట్రాజులు అణిచివేతకు గురవుతున్నారని వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని భట్రాజుల సంఘం రాష్ట్ర అద్యక్షుడు పూర్ణ చంద ర్‌రాజు అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. భట్రాజు సామాజిక వర్గానికి గొప్ప చరిత్ర ఉందని, కవులు, రచ యితలుగా రాజుల కొలు వుల్లో ఉంటూ వారి మంచిని పద్యరూపంలో వ్రాసి ఆ గ్రంథా లను అంకితమిచ్చి సాహిత్యాన్ని సుసంపన్నం చేశా రన్నారు. భట్రాజు సామాజిక వర్గాన్ని గుర్తించి సంఘం భవనానికి సీఎం కేసీఆర్ హైద్రాబా దులోని కోకాపేటలో 20 గుంటలు కేటాయించడం గర్వకారణమన్నారు. భట్రాజు కులస్థుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం సాధ్యమని తెలిపారు. అనంతరం సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా ప్రతికంఠం దేవేందర్‌రాజు, గౌరవ అధ్యక్షునిగా ఎన్.మనోహర్‌రాజు, ప్రధాన కార్యదర్శిగా భాస్కరుని శ్రీనివాసరాజు, కోశాధికారిగా నారాయణరాజు, ఉపాధ్యక్షులుగా సంజీవరాజు, కిరణ్‌రాజు, సహాయకార్యదర్శిగా పి.కృష్ణమోహనరాజు, న్యాయసలహాదారుగా ప్రవీణ్‌రాజు, కార్యవర్గ సభ్యులుగా సంజీవరాజు, రామరాజు,రాజేష్‌రాజు,కొండంరాజు,ఆమని,లక్ష్మి లను ఎన్నుకోగా వారు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కృపాకర్‌రాజు, యుగేందర్ రాజు,భాస్కర్‌రాజు,కిరణ్‌రాజు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అడోకసి అనే పదాన్ని తొలగించాలి

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల ప్రమోషన్ల విషయంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు న్యాయంగా రావాల్సిన వాటా విషయంలో ఇబ్బందిగా మారిన అడోకసి అనే పదాన్ని వెంటనే తొలగించాలని మాదిగ ఉద్యోగసమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమవారపు ఐలయ్య అన్నాడు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవన్‌లో మాదిగ ఉద్యోగసమాఖ్య, ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాగంటి ప్రభాకర్, గుండాల రంజిత్, రాయల్,నర్సయ్య,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జెండా పేదలకు అండ

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



సమాజంలో పేదలకు బిజెపి అండగా ఉంటుందని పాలకుర్తి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ పెదగాని సోమయ్య అన్నారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలోని ప్రజాగోస బిజెపి భరోసా యాత్రలో భాగంగా స్ట్రీట్ కార్నర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని నరేంద్రమోదీ నాయకత్వంలో శక్తివంతమైన దేశంగా భారత్ ఎదుగుతుందని విశ్వగురుస్థానంలో నిలిపేందుకు ప్రధానిమోదీ ఎంతో శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శివసాయి, దామోదర్‌రెడ్డి, పల్లెకుమార్, ప్రైండ్ల రాజేష్, ఉల్లేందుల రాజేష్,వడ్లకొండ రవి,శ్రావన్ తదితరులు ఉన్నారు.

## ఉచితవైద్య శిబిరంతో ప్రజలకు ఉపయోగం

నెల్లికుదురు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



ఉచిత వైద్య శిబిరంతో గ్రామప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని నాయకులు దార్ల శివరాజ్ అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో దార్ల సురేష్ జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో కీ.శే దార్ల సురేష్ పేరుతో అనేక ప్రజా ఉపయోగ సేవా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. మున్ముందు కూడ ఇదే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.కాగ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 2వందల మందికి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.వైద్య శిభిరం డాక్టర్లు నేతావత్ వెంకన్న గైనకాలజిస్టు, అర్జున్ డెంటల్, సురేందర్ చర్మ వ్యాది నిపుణులతోపాటు పలువురు డాక్టర్లు పాల్గొనగా,ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొనికెన జ్యోతి శ్రీను, ఎంపిటీసి ఆదూరి కళాధర్‌రాజు, మాజీ సర్పంచ్ గంజి శ్రీను, భూర్గుల మోష, ఆరెపెల్లి రాంబాబు, ఇసంపెల్లి నవీన్, అంగోతు లక్ష్మతి, గొల్లపెల్లి కుమార్, రేను వెంకన్న, రామగిరి ఉప్పలయ్య, గాజుల ఉప్పలయ్య పాల్గొన్నారు.




# రాత్రి వేళ కూడా ఉపాధిహామీ ప్రజావేదిక

**బయట పడుతున్న అనేక లొసుగులు**

**14 జిపిలు పూర్తి, 25 జిపిలు బాకి**

**గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

గూడూరులోని వెలుగు కార్యాలయ ప్రాంగణంలో చేపట్టిన ఉపాధిహామీ సోషల్ ఆడిట్ ప్రజా వేదిక రా త్రి పొద్దుపోయే వరకు కూడా కొనసాంది. గ్రామాలలో నిర్వహించిన తనిఖీలు, గ్రామ సభల అనంతరం ఆదివారం మండలస్థాయి ప్రజావేదిక నిర్వహించారు. మండలంలో మొత్తం 39 గ్రామపంచాయతీలు ఉండగా వీటన్నింటికి సంబంధించి ప్రజావేదిక ఒక్కరోజులో పూర్తి చేసే అవకాశం లేదని ముందుగానే గుర్తించిన అధికారులు తొలిరోజు 22 గ్రామపంచాయతీలు, ఆ తెల్లవారి మిగిలిన గ్రామపంచాయతీల ఆడిట్ నిర వ్వహించాలని నిర్ణయించారు. అయితే ప్రతి గ్రామపంచాయతీకి సంబంధించి సోషల్ ఆడిట్ సిబ్బంది ప్రజావేదిక ముందు ఉంచుతున్న నివేదికలు ఎక్కువ సమయం తీసుకుంటుండంతో ఆదివారం రాత్రి 9 గంటల వరకు 14 పంచాయతీలు మాత్రమే పూర్తి చేయగలిగారు. మండలంలో 2019 నుండి 2022 వరకు చేపట్టిన రూ.20.51 కోట్ల విలువ గల పనులపై గత కొన్ని రోజులుగా గ్రామాల వారీగా సోషల్ ఆడిట్ జరిగింది. తుది ప్రక్రియగా ఆదివారం చేపట్టిన ప్రజావేదికకు డిఆర్‌డిఓ సన్యాసయ్య హాజరు కాగా సోషల్ ఆడిట్ సిబ్బంది అందించిన నివేదికలపై సమీక్షించారు. ప్రజావేదికలో నివేదికలు పూర్తయిన గ్రా మ ం వ ం చా య ం తీ ల త క ం సంబంధించి సోషల్ ఆడిట్ బృందం అనేక అభ్యంతరాలను అధికారుల ముందు ఉంచింది. ఉపాధి నిధులతో చేపట్టిన పలురకాల పనులకు ఎంబి రికార్డులు సరిగా లేవని, మస్టర్లలో హాజరు లేకుండానే పేమెంట్స్ చేసారని, నిర్మించని ఇంకుడు గుంతలకు కూడా పలు గ్రామపంచాయతీల్లో పేమెంట్లు చేసారని తమ నివేదికలో వెల్లడించారు. హరితహారం కార్యక్రమానికి సంబంధించి పిపివిలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఇనిస్టిట్యూషనల్ ప్లాంటేషన్‌లలో భాగంగా నాటినట్లు చూపెట్టిన సంఖ్యలో మొక్కలు ఆడిట్ సమయంలో లేవని బహిర్గతం చేసారు. లేని మొక్కలకు కూడా నీళ్ల పెట్టినట్లు నిధులు విడిపించారని తెలిపారు. వివరాల వారీగా ఎంబి రికార్డులు చేయకుండానే పేమెంట్లు జరిపారని తెలిపారు. రాజనపల్లి గ్రామపంచాయతి పరిధిలో మొక్కల



పెంపకానికి సంబంధించి రూ.1.56 లక్షలు వ్యయం చేసారని, మరో పనికి రూ. 2.96 లక్షలు ఖర్చు చేసారని, అయితే వాటికి ఎంబి రికార్డే లేదని ప్రజావేదికలో తెలిపారు. అదనపు పేమేంట్ల విశయానికి సంబంధించి వచ్చిన అభ్యంతరాలపై డిఆర్‌డిఓ సీరియస్‌గా స్పందించారు. ఇజిఎస్ సిబ్బందిని సున్నితంగా మందలించారు, ఎర్రకుంటతండా గ్రామపంచాయతి పరిధిలో చేసిన పనులు రూ.2.63 లక్షలకు ఇజిఎస్ అధికారులు రికార్డులు ఇవ్వలేదని సంబంధిత డిఆర్‌పి ప్రజావేదికలో తెలిపారు. ఇలాంటి అనేక లొసుగులకు సంబంధించి సోషల్ ఆడిట్ సిబ్బంది లేవనెత్తిన అభ్యంతరాలపై డిఆర్‌డిఓ పిడి సన్యాసయ్య సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈసందర్భంగా అభ్యంతరాలు వచ్చిన కొన్ని పంచాయతీలలో మేట్ల తొలిగింపుకు, సిబ్బందిప పెనాలిటీలకు ఆయన ఆదేశించారు. ప్రజావేదికలో పాల్గొన్న గూడూరు సర్పంచ్ రమేష్‌నాయక్ మెటీరియల్ కాంపోనెంట్ కింద రావాల్సిన డబ్బులు తమకు రావడం లేదని డిఆర్‌డిఓ ధృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించి తమ పేమేంట్లు జరిగేలా చూడాలని కోరారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం మాట్లాడుతూ ప్రజావేదికలో వెలుగు చూసే లోపాలపై ఇజిఎస్ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు పునఃసమీక్ష చేసుకొని అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలని కోరారు. తొలిరోజు ప్రజావేదికలో ఎంపిడిఓ రోజారాణి, అంబుడ్స్‌మన్ ఆదాము, డివిసి వెంకటరమణ, బండి వాసుదేవరెడ్డి, క్యాసి సురేందర్, ఎంపిడిఓ గోవిందరావు, ఇంచార్జి ఎపిఓ బన్సీలాల్, ఎస్ఆర్పీలు సుధాకర్, పాల్గొన్నారు.

## కుమారస్వామి మృతి పార్టీకి తీరని లోటు



**గంగారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

ములుగు జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నల్లెల కుమారస్వామి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ మండల ఇంచార్జి చల్ల నారాయణ రెడ్డి, ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావులు అన్నారు. గంగారం మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సంతాపసభలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కుమారస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుమారస్వామి తన రాజకీయ ప్రస్థానంలో కాంగ్రెస్ పార్టీ కొరకు చేసిన త్యాగాలు, కార్యక్రమాలు మరువలేనివని అన్నారు. పలువురు నాయకులు కన్నీటి పర యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు జెజ్జరి సాంబయ్య, జాడి సాంబయ్య, జోగ నర్సయ్య, సాయిరి వెంకన్న, గోగు సునిల్, సిద్దబోయిన పాపారావు, ఇర్ప శేఖర్, కారం రాజు, యండి అజీమ్, సునారి పద్మ, బెజ్జరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆరెపల్లిలో శరవేగంగా సిమెంట్ రోడ్డు ప్రారంభం



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 26:**

మండల కేంద్రంలోని నూతన గ్రామ పంచాయితీల నిధులతో గ్రామంలోని సర్పంచ్ బూర్గుల రామారావు అధ్వర్యంలో శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్బంగా సర్పంచ్ ఆట్లాడుతూ ఎమ్మెల్యే నిధుల నుండి 3క్షలు, ఈజీఎస్ నిధుల నుండి 5లక్షల నిధులతో గ్రామ అభివృద్ధికి సిమెంట్ రోడ్డును వేస్తున్నట్టుగా తెలిపారు. గ్రామ పంచాయితీలను సస్యశ్యామలం చేయడమే రాష్ట ప్రభుత్వం ఉద్దేశ్యమని స్థానిక ప్రజల అధిఆకారుల సహాయ సహాకారాలతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేగులగూడెం గ్రామ కమిటీ ఎన్నిక



**మహముత్తారం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

మండలంలోని రేగులగూడెం గ్రామంలో ఆదివారం ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం గ్రామ కమిటీని జిల్లా అధ్యక్షుడు, వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం ఆధ్వర్యంలో నాయకపోడ్ సేవా సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవ ంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

గ్రామ కమిటీ అధ్యక్షునిగా కోడి సురేష్, ఉపాధ్యక్షులుగా ఓల్లాల శ్రీరామ్, ప్రధాన కార్యదర్శిగా కోలకాని లక్ష్మణ్, కోశాధికారిగా కాల్నేని లక్ష్మన్, ప్రచార కార్యదర్శిగా కోడి చిరంజీవి, సంయుకతన కార్యదర్శిగా చీపురు బుచ్చయ్య, కార్యవర్గ సభ్యులుగా కోట నరేందర్, కోడి హరీష్, కోడి మధునయ్య, కోడి మధూకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఇనుముల సంతోష్, మండల అధ్యక్షుడు రాంనేని వెంకట్రాజం, డివిజన్ ప్రచార కార్యదర్శి బైరి కొంరయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఇనుముల మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బెల్లంకొండ సమ్మయ్య, ఉపసర్పంచ్ కోట స్వామి, కులపెద్దలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**మహముత్తారం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

మండలంలోని సింగారం గ్రామ కమిటీ అధ్యక్షులు ఎరినేని పెద్ద నర్సయ్య, చిన్న నర్సయ్య తల్లి మృతి చెందగా ఆదివారం నాయకపోడ్ జిల్లా కమిటీ అధ్యక్షుడు భూమయ్య పరామర్శించి 25కిలోల బియ్యంను అందజేశారు. ఈపరామర్శలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచందర్, జిల్లా ప్రచార కార్యదర్శి ఇనుముల సంతోష్, డివిజన్ ప్రచార కార్యదర్శి బైరి కొమురయ్య, మండల అధ్యక్షుడు రాంనేని వెంకట్రాజం, ప్రధాన కార్యదర్శి ఇనుముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో కుటుంబ పాలనకు అంతం



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 26:**

మండల కేంద్రం సూరారం గ్రామంలోని కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బ్లిట్ల లింగయ్య అధ్యక్షతన దేశ ప్రధాని నరేంద్ర మోడీ మన్‌కీ భాత్ కర్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానకి ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పుల్యాల కిషన్ మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఇరువై నాలుగు గంటల ఉచిత కరెంట్, 3ఎకరాల భూపంపిణీ, నిరుధ్యోగ భృుతి, డబుల్ డెడ్రూమ్స్ ఇలా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అన్ని విఫలం ఆయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపరుల విభాగం జిల్లా అధ్యక్షుడు మస్కె వెంకటేశ్ యాదవ్, మండల ఉపాధ్యాక్షుడు పల్లెపాలి మధుకర్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు పుట్ట కనకయ్య, మిట్టపల్లి మధుకర్, గాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రవహిస్తున్న కెనాల్ కాలువలు



**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:** ఒకప్పుడు ఎండాకాలంలో వాగులు, వంకలు, చెరువులు, కలువలు నీరులేక ఎండిపోయేవి.. అంతేకాకుండా పశువులు కూడా త్రాగడానికి నీరు దొరికేది కాదు. గత కొద్ది సంవత్సరాల నుండి స్వరాష్ట్రంలో ఎస్సారెస్పీ కాలువలు వేసవిలో కూడా ప్రవహిస్తున్నాయి. దీంతో మహబూబాబాద్ ప్రాంతంలోని ఏ చెరువు చూసినా జలకళతో కళకళలాడుతున్నాయి. దీంతో రైతులు వానాకాలం పంటలు సాగుచేసేవిధంగా వేసవిలో కూడా గంటభూమి కూడా వదిలిపెట్టకుండా వరిసాగుతోపాటు మొక్కజోన్న, వేరుశనగ, బొబ్బెర ఇతర వాణిజ్య పంటలను సాగుచేశారు. ప్రతిరోజు కెనాల్ కాలువ ద్వారా నీరు ప్రవహిస్తూ చెరువలోకి వస్తుండడంతో వేసవిలో సాగుచేసిన పంటలకు సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఎండాకాలం వచ్చిందంటే గ్రామీణ ప్రాంతంతోపాటు గిరిజన తండాలల్లో త్రాగునీరు కోసం మైళ్లదూరం వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు అలా కాకుండా ఇంటి ఆవరణలో ఉన్న బావితోపాటు చేతిపంపుల్లో నీరు ఉండడంతో త్రాగునీటికి కూడా ఎలాంటి కొరత లేకుండా ఉందని గ్రామీణప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇప్పటికి కూడా కొన్ని ప్రాంతాలల్లో త్రాగునీటితో

## చెరువులకు జలకళ
## పచ్చని పైర్లతో పంటలు
## ఆనందంలో అన్నదాతలు

కష్టాలు తప్పడం లేదు. కోట్ల రూపాయలు ఖర్చుచేసి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందిస్తామని ప్రభుత్వం నల్లా కనెక్షన్‌లు ఇవ్వడం మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందివ్వకపోవడం వల్లనే కొంత త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా కావడానికి అధికారుల నిర్లక్ష్యమా.. లేక మరోకటేమో గాని లక్షలు ఖర్చుచేసి మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వడం వృధా అవుతుందని అంటున్నారు. ఇప్పుడు ఏ గ్రామానికి వెళ్లి చూసినా చెరువులు, కుంటలు నిండి కలకళలాడుతున్నాయని దీంతో వేసవిలో పశువులకు, జీవరాసులకు త్రాగునీటి కొరత ఉండదని ఇప్పటికైనా అధికారులు మిషన్ భగీరథ ద్వారా అందించే త్రాగునీటిని అందని ప్రాంతాలకు సక్రమంగా అందేవిధంగా చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.





# నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌లో పొగలు

## మానుకోట స్టేషన్‌లో నిలిచిన రైలు
## పలు రైళ్లకు అంతరాయం



**మహబూబాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఇటీవల హైద్రాబాద్‌లోని మౌలాళి-చర్లపల్లి స్టేషన్‌ల మద్యలో రైలు పట్టాలు తప్పి పెనుప్రమాదం తప్పడంతో అధికారులతో పాటు ప్రయాణికులు కూడా ఊపిరిపిల్చుకున్నారు. అది మరువక ముందే ఆదివారం అహ్మదాబాద్ నుండి చైన్నై వెళ్లే నవజీవన్ ఎక్స్‌ప్రెస్ రైలులో మహబూబాబాద్ రైల్వేస్టేషన్ రాగానే పొగలు రావడంతో ఒక్కసారిగా ప్రయాణికులు, అధికారులు ఉలిక్కపడ్డారు. రైల్వే అధికారులతో పాటు కార్మికులు, రైల్వే పోలీస్‌లు చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పిందని చెప్పవచ్చు. కారణం నవజీవన్ ఎక్స్‌ప్రెస్ బ్రేకులు పట్టివేయడంతో వాటి నుండి ఒక్కసారిగా పొగలు వ్యాపించడంతో ఇలా జరిగిందని దీంతో ఎలాంటి ప్రమాదం జరుగలేదని అధికారులు తెలిపారు.

# జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం



**భూపాలపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం జిల్లా స్థాయి తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్‌రెడ్డి, తైక్వాండో జిల్లా ప్రసిడెంట్ దిలిప్, జిల్లా అసోసియేషన్ వైస్ చైర్మన్ ఆదినారాయణ, పోలవేని మహేందర్, శ్రీకాంత్, కోచ్ రజనీకాంత్, మామిడి శ్రావణి, రాగిణిప్రియ పాల్గోన్నారు.

# అటవీ భూముల్లో అక్రమంగా బోర్ల తవ్వకాలు

## పట్టించుకోని అటవీశాఖ అధికారులు

**నల్లబెల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** అక్రమంగా అటవీ భూములతో పోడు భూముల్లో బోర్లు తవ్వుతున్న సంబందిత అధికారులు పట్టించుకోని సంఘటన మండలంలోని ఆసరవెల్లి శివారు చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మండలంలోని ఆసరవెల్లి శివారు అటవీ భూములు, పోడు భూముల్లో గత కొంత కాలంగా రాత్రి వేళ అక్రమంగా బోర్లు వేయించుకుంటున్నట్లు అదేవిధంగా రెండు మూడు చోట్ల భారిబావి తవ్వితే నీళ్లు పడకపోవడంతో మరోచోట సుమారు 500 ఫీట్ల లోతు బోర్లు తవ్వుతున్న సంబంధిత అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని సమీప గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత తంతు జరుగుతున్నా అటవీశాఖా అధికారులు నియంత్రించకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా కొంత మంది పోడు రైతులను బోర్లు వేస్తున్నా పట్టించుకోని అటవీశాఖాధికారులు మరికొంత మంది వేసే ప్రయత్నం చేసినా వారిని అడ్డుకుంటున్నారు. దీనిపై మతలబు ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏదేమైనప్పటికి ఇలా అక్రమంగా బోర్లు తవ్వుకుంటున్న వ్యక్తులపై సంబందిత అటవీశాఖాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**కఠిన చర్యలు తీసుకుంటాం...**

అక్రమంగా పోడు భూములతో పాటు అటవీ భూముల్లో బోరు బావులు తవ్వినట్లయితే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు కేసులు నమోదు చేస్తామని సంబందిత



అటవీశాఖాధికారులు పేర్కొన్నారు. బోర్లు తవ్వుతున్న సమయంలో సమచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు.



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

## కరాటే ఆత్మ స్థైర్యానికి ఎంతో దోహదపడుతుంది : పీవో అంకిత్

**ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

**విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి**

కరాటే ఆత్మ స్థైర్యానికి ఎంతో దోహదపడుతుంది ఐటీడీఏ పీవో అంకిత్ అన్నారు. స్థానిక ఐ టిడీఏ గిరజన భవన్‌లో ఆదివారం సూర్య షోటోఖాన్ అకాఢమీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి 5వ స్థాయి కరాటే ఛాంపియన్ షిఫ్ 2023 పోటీలను పీవో అంకిత్, ఏటూర్‌నాగారం ఏఎస్పి సంకీత్ , టోర్నమెంట్ పాయం సురేష్ , టోర్నమెంట్ రిఫరీ, జడ్జి చంద్రశేఖర్‌లు జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈ పోటీలలో తెలగాణలోని 33 జిల్లాల నుంచి క రాటే విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలు గతంలో ఇతర జిల్లాల్లో జరిగేవని, ఇప్పుడు మన ప్రాంతంలో జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కరాటే ఆర్గనైజర్లు ఉచితంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని కోరారు. విద్యార్థులకు కావాల్సిన ఏర్పాట్లు ఐటీడీఏ ద్వారా చేస్తామని ఈ స ందర్భంగా ఆయన అన్నారు. త్వరలో జెడ్పిహెచ్‌ఎస్, గురుకులం, ఆశ్రమ పాఠశాలలో కరాటే శిక్షణ తరగతులు ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. గతంలో ప్రత్యేక శిక్షణలు ఇచ్చామని ఈసందర్భంగా పీవో అన్నారు. అనంతరం ఏఎస్పి సంకీత్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, ఇక్కడ ఉన్న ప్రతి విద్యార్థిగా ఉద్యోగస్థుడిగా స్థిరపడాలని ఆకాక్షించారు. విద్యార్థులు నక్సల్స్‌వైపు గాని, వారి మాటలను కాని పట్టించుకోవద్దని అన్నారు. విద్యార్థిణులపై జరుగుతున్న ఆకతాయిల ఆగాయిత్యాలను అరికటడతామని అన్నారు. ఎవరూ కూడా అపదలో ఉన్నప్పుడు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు. కరాటేలో ఉత్తీర్ణత పొందిన వారికి సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. క్రీడాకోటాలో ఉద్యోగాలు పొందేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. వరల్డ్ కునకోసి షోటోఖాన్ ఆర్గనైజేషన్ డిప్లొమో సర్టిఫికెట్ బ్లాక్ బెల్డ్ గ్రహిత లావణ్యకు సర్టిఫికెట్, బ్లాక్ బెల్ట్‌ను ఐటిడిఏ పీవో అంకిత్, ఏఎస్పి సంకీత్‌లు అందజేశారు. అనంతరం చాంఫియన్ షిఫ్ సర్టిఫికెట్లను ప్రతిభ క నబరిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లను అం దజేశారు. అంనతరం కరాటే మాస్టర్‌లకు కప్పులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరాటే టోర్నె నిర్వాహకులు సురేష్, బాలాజి, జడ్జి చంద్రశేఖర్, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, ప్రెస్ అధ్యక్షులు అఫ్జల్‌పాషా, ప్రధాన కార్యదర్శి అలవాల శ్రీనివాస్, ఖాజా పాషా, పుల్సం పురుషోత్తం, సుధాకర్, కోటయ్యు, రాఘవులు, కరాటే మాస్టర్‌లు మైపతి సంతోష్, హన్మంతు, సాంబయ్యు, లక్ష్మణమూర్తి, వెంకటేశ్వర్లు, లావణ్య, మౌనికలు పాల్గొన్నారు.

